# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 23 ఆగస్టు, 2026 | పేజీలు : 08


## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో నాణ్యత లోపాలు



**ప్రజాపక్షం / వాంకిడి :** పేదల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు గుర్నూలే నారాయణ డిమాండ్ చేశారు. వాంకిడి మండలం పాటగూడ గ్రామ పంచాయతీ పరిధిలో లబ్ధిదారు సోయం సోంబాయి కోసం నిర్మిస్తున్న ఇంటి స్లాబ్‌కు పగుళ్లు ఏర్పడి వర్షపు నీరు కారుతున్న విషయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, నాసిరకం సామగ్రి వాడటం వల్లే స్లాబ్‌కు పగుళ్లు వచ్చాయని ఆరోపించారు. ఇంజనీరింగ్ అధికారులు వెంటనే నిర్మాణ నాణ్యతపై విచారణ జరపాలని, నిబంధనలకు అనుగుణంగా లేని పాత స్లాబ్‌ను పూర్తిగా తొలగించి కొత్తది వేయాలని కోరారు. ఇందుకు అయ్యే అదనపు ఖర్చును లబ్ధిదారుపై మోపకుండా కాంట్రాక్టర్ నుంచే రికవరీ చేయాలని స్పష్టం చేశారు. నాసిరకం సామగ్రిపై సమగ్ర విచారణ జరిపి, ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకు అధికారులు పర్యవేక్షించి లబ్ధిదారుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మున్సిపల్ కార్మికులకు సిడిఎంఎ ఆదేశాలు అమలు చేయాలి



### మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎండి ఉస్మాన్

**ప్రజాపక్షం/ కోరుట్ల :** తెలంగాణ మున్సిపల్ స్టాఫ్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) జిల్లా కార్యదర్శి ఎండి ఉస్మాన్ (ఎఐటియుసి) జిల్లా గౌరవ అధ్యక్షులు సుతారి రాములు ఈరోజు కోరుట్ల మున్సిపల్ కమిషనర్ వి. రాఘవేంద్రను కలిసి సి డి ఎం ఏ కమిషనర్ కార్యాలయం నుంచి విడుదల చేసిన మేమో (నం0,1036113/2026/జి2, డిటి,17082026) ను అమలు చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ ప్రతి నెల కార్మికుల వేతనం నుండి ఇపిఎఫ్, ఈఎస్ఐ కాంట్రిబ్యూషన్ (యాజమాని ఉద్యోగి) ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్/ ఇన్సూరెన్స్ ఆఫీస్ కు చెల్లించాలి. ఈపీఎఫ్ వైబ్ సెట్ లో ఎటువంటి విస్మృతి లేకుండా అప్డేట్ చేయాలి. కార్మికులకు పిఎఫ్ స్లిప్పులను కూడా అందజేయాలి. మినహాయించబడిన డిఏ ఏరియాస్ మొత్తాన్ని రెగ్యులర్ కార్మికులు/ ఉద్యోగుల సంబంధిత పీఎఫ్ ఖాతాలో జమ చేయాలి. యూఎల్ బి లలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికులందరికీ మాస్కులు,గ్లౌజులు,ఆయిల్, సోపులు,చెప్పులు వంటి అవసరమైన భద్రత పరికరాలు,సంక్షేమ వస్తువులను మున్సిపల్ కమిషనర్లు తప్పకుండా తగిన మోతాదులో అందేలా చర్యలు తీసుకోని ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సంవత్సరానికి 15 రోజుల సాధారణ సెలవులను (క్యాజువల్ లీవ్) కార్మికులకు అందించాలి లేదా అటువంటి సాధారణ సెలవులను వినియోగించుకోవడం వల్ల వేతనంలో కోత లేకుండా కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కాలానికి అనుపాతంగా అందించాలి. రొటేషన్ పద్ధతిని అనుసరించి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు వీకెండ్ సెలవులు (వారానికి ఒక రోజు) , జాతీయ పండుగ సెలవులు (సంవత్సరానికి 8) అందించాలి పైన పేర్కొన్న ఆదేశాలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాగుట్ల సాయి,తెడ్డు సాయిలు,బోలుమల్ల గంగారం,చి ట్యాల ప్రవీణ్,తెడ్డు గంగ నరసయ్య,జంపయ్య, మారుతి ,కోటే ష్, శ్రీధర్,తదితర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

### ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్



**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవ లు అందించాలని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అధికారులను ఆదేశించారు. శనివారం మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, వైద్య సిబ్బంది పనితీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా రక్త పరీక్షలు, ఎక్స్‌రే సేవలు సక్రమంగా అందడం లేదని పలువురు రోగులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఆయన వెంటనేడిఎంహెచ్ఒతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. రక్త పరీక్షలు, ఎక్స్‌రే సహా అవసరమైన అన్ని వైద్య పరీక్షలు నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వైద్యం కోసం వచ్చే పేద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. రోగులకు అందుతున్న వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.ఆసుపత్రికి అవసరమైన మౌలిక వసతులు, వైద్య పరికరాలు, మందుల కొరత తదిత ర సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని డా. స ంజయ్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ నాయకులు,న్యాయవాది ఆకుల ప్రవీణ్, ఏలుగందుల శ్రీనివాస్ గౌడ్,మొరపు తేజ,బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్‌ను ముంపు గ్రామంగా ప్రకటించాలని ధర్నా

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నం* పోలీసులకు గ్రామస్థుల తోపులాటలో మహిళలకు గాయాలు

**ప్రజాపక్షం / గంగాధర :** నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు శనివారం గంగాధరలో ఆందోళకు దిగారు. జగిత్యాలకరీంనగర్ ప్రధాన రహదారిపై భారీగా చేరుకున్న గ్రామస్థులు ధర్నా నిర్వహించి తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరి,్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు తమ పోరాటాన్ని విరమించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ ఆందోళనకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి తదితరులు మద్దతు తెలిపారు.

### పోలీసులతో తోపులాట

ప్రధాన రహదారిపై ధర్నాకు దిగిన గ్రామస్థులను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు, గ్రామస్థుల మధ్య తోపులాట జరిగింది. తోపులాటలో పలువురికి స్వల్ప గాయాలైనట్లు సమాచారం. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి చేసేందుకు గ్రామానికి చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో బయలుదేరారు. మార్గమధ్యలో పోలీసులు వారిని అడ్డుకోవడంతో మరోసారి ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలీసులు, మహిళలకు జరిగిన తోపులా



టలో ఇద్దరు మహిళలకు గాయాలైనట్లు గ్రామస్థులు తెలిపారు.

### భారీగా పోలీసులు మోహరింపు

ఆందోళనకారులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వైపు వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు భారీగా మోహరించారు. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టారు. నారాయణపూర్‌ను ముంపు గ్రామంగా ప్రకటించేవరకు తమ ఆందోళనలు, పోరాటాలు కొనసాగుతాయని గ్రామస్థులు స్పష్టం చేశారు.

## ప్రణాళిక ప్రకారం రాజన్న ఆలయ నిర్మాణ పనులు



### కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (విటిఎడిఎ) ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలో వీటీఏడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి, నిత్యాన్నదాన సత్రం నిర్మాణం, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ శనివారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులను ప్రణాళిక ప్రకారం చేపట్టి, వేగవంతంగా, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు జరిగిన పురోగతిని అధికారులను అడిగి జిల్లా కలెక్టర్ తెలుసుకున్నారు. అధికారులు సమన్వయంతో పని చేయాలని, నిర్మాణ ప్రక్రియలో జాప్యం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యాన్నదాన సత్రం నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టాలన్నారు. ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేందుకు మరింత మంది కూలీల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ గడువులోగా ప్రణాళిక ప్రకారం వేగవంతంగా పనులు పూర్తి చేసేలా చూడాలని, సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ఈ భీమ్లా నాయక్, ఆలయ ఈవో రమాదేవి, ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, మోతిలాల్ స్థపతి, సూర్యనారాయణ మూర్తి, తదితరులు ఉన్నారు.

## మానసిక వికలాంగుల పాఠశాల
### మానవ సేవయే మాధవసేవకు నిదర్శనం



వివరాలు మెయిన్‌లో..

## ఆటో కార్మికుల సమ్మెకు సహకరించండి!

**ప్రజాపక్షం/గోదావరిఖని:** తెలంగాణ యునైటెడ్ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ ఆధ్వర్యంలో ఎన్‌టిపిసి టౌన్‌షిప్‌లోని కేంద్రీయ విద్యాలయం వద్ద ఆటో డ్రైవర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈనెల 24న చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త ఆటోల నిరవధిక బంద్‌కు మద్దతు తెలిపి సంపూర్ణ సహకారం ఇవ్వాలని ఆటో డ్రైవర్లను కోరినట్లు రవికుమార్ తెలిపారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు

**ప్రజాపక్షం/ముత్తారం :** వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పోతారం గ్రామ సర్పంచ్ చరణ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు.గ్రామ సర్పంచ్ ఊట్ల చరణ్ ఆధ్వర్యంలో శనివారం గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామంలోని పలు వీధుల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించారు.ఇందులో భాగంగా వీధుల్లో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలను, డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని సిబ్బందితో తొలగింపజేశారు. దోమల నివారణలో భాగంగా గడ్డి ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి,గడ్డి నియంత్రణ మందులను స్ప్రే చేయించారు..ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది,వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## రూపారెడ్డి మృతికి కొవ్వొత్తులతో నివాళి

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** నల్గొండ జిల్లాలో ప్రైవేట్ పాఠశాల ప్రిన్సిపాల్ రూపారెడ్డి మృతికి సంతాపంగా మెట్‌పల్లిలోని ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో నివాళులర్పించారు.పాత బస్టాండ్ సమీపంలోని శాస్త్రి విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పిటిఎ ఆధ్వర్యంలో శాంతియుతంగా సంతాపం వ్యక్తం చేశారు.రూపారెడ్డి మృతికి దారితీసిన పరిస్థితులను పిటిఎ తీవ్రంగా ఖండించింది.కార్యక్రమంలో పిటిఎ అధ్యక్షుడు తోకల సత్యనారాయణ,ఉపాధ్యక్షుడు దొంతుల చిన్నయ్య, సంగీత, తోట నరేందర్,అడ్డగట్ల సురేందర్ ,మారంపల్లి కైలాస్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం పునఃసర్వే పనులు పూర్తి

### అదనపు కలెక్టర్ శ్రీరాములు



**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్:** ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పునఃసర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి, సుల్తానాబాద్ మండలం చిన్నబొంకూర్ గ్రామాల్లో కొనసాగుతున్న పునఃసర్వే పనుల పురోగతిని అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామాల్లో ఇప్పటివరకు పూర్తయిన పునఃసర్వే పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పునఃసర్వే ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. నిర్ణీత సమయంలో పునఃసర్వే పనులను పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆదేశించారు.పునఃసర్వే ప్రక్రియలో భాగంగా చేపట్టే ప్రతి పనిని నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని, పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో జిల్లా సర్వే అధికారి, పెద్దపల్లి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే, డి. సోమేశ్వర్ పెద్దపల్లి తాసిల్దార్ రాజయ్య, సుల్తానాబాద్ తాసిల్దార్ బషీరుద్దీన్,సర్వేయర్లు,తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# బోధన 'అరణ్య రోదన'గా మారుతుందా?



**ప్రజాపక్షం/కోరుట్ల :** నల్లగొండ జిల్లా కొండమల్లెపల్లిలో ప్రిన్సిపల్ కల్లు రూపారెడ్డి దారుణ హత్యోదంతం యావత్ ఉపాధ్యాయ లోకాన్ని పిడుగుపాటులా తాకింది. తమ తప్పులను సరిదిద్దినందుకే విద్యార్థులే విచక్షణ మరిచి గురువు ప్రాణాలు తీసిన అమానవీయ ఘటన ప్రతి విద్యాసంస్థనూ తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తోందని ట్రాస్మా అధ్యక్షులు ఎం.ఏ బారీ అన్నారు. కోరుట్ల పట్టణంలోని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల ఆధ్వర్యంలో శనివారం రోజున ఆర్డీవో, మండల రెవెన్యూ కార్యాలయం, కోరుట్ల సర్కిల్ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. అనంతరం కోరుట్ల పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాస్మా అధ్యక్షులు ఎం. ఏ బారీ మాట్లాడుతూ నిత్యం ప్రాణభయంతో విధులు నిర్వర్తించాల్సి వస్తే, రక్షణ లేని తరగతి గదిలో జరిగే బోధన 'అరణ్య రోదన'గా మారుతుందని హెచ్చరించారు. గురువులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక చట్టపరమైన రక్షణ వ్యవస్థను రూపొందించాలని కోరారు.

**విద్యార్థుల పై తల్లిదండ్రుల ప్రధాన పాత్ర:** విద్యార్థుల నడివడికల పై విద్యావేత్తలు,ఉపాధ్యాయులు పలు కీలక విషయాలను ప్రస్తావించారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో విద్యార్థులు స్మార్ట్‌ఫోన్ల దుర్వినియోగం, చెడు సావాసాలు, సులభంగా డబ్బు సంపాదించాలనే విపరీత ఆలోచనల బారిన పడుతున్నారు. తొలి గురువులైన తల్లిదండ్రుల బాధ్యత ఇంట్లో పిల్లల నడవడిక, వారి ప్రవర్తనలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు గమనించాల్సింది తల్లిదండ్రులే. పాఠశాల,ఉపాధ్యాయుల పట్ల విద్యార్థుల్లో భయభక్తులు,గౌరవ భావం పెంపొందేలా కుటుంబ వాతావరణం ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాస్మా కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి దీపక్,సభ్యులు సత్యనారాయణ,బండి మహాదేవ్, శంకర్,రమేష్,దామోదర్,రాజేంద్రప్రసాద్, నాగభూషణం, మొయిజ్,వివిధ కళాశాలల ప్రిన్సిపాల్,తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్‌లతో సమ న్యాయం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** లోక్ అదాలత్ లతో ఇరు వర్గాలకు సమ న్యాయం అందుతుందని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లలో ఇరు పక్షాల అంగీకారంతో రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. కక్షిదారులు వ్యయ ప్రయాసలకు గురికాకుండా ఇరు వర్గాలు రాజీ ద్వారా తమ కేసులను పరిష్కరించుకోవాలని సూచించారు . లోక్ అదాలత్ తీర్పులపై ఎలాంటి అప్పీలు ఉండదని తెలిపారు. అనంతరం సీనియర్ సిటిజన్లు రిటైర్డ్ ఉపాధ్యాయులు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులతో పాటు రిటైర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, ఖాలిక్, నర్సయ్య లను జడ్జి దుర్గం గణేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ లోక్ అదాలత్ లో పలు క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు,చెక్ బౌన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి కేసులు పరిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, ఏజీపీ దూడం ఆంజనేయులు, సెంకడ్ క్లాస్ మెజిస్ట్రేట్ నేరెళ్ల శంకరయ్య, లోక్ అదాలత్ సభ్యులు మాడూరి ఆంజనేయులు, చీకటి సంతోష్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, న్యాయవాదులు, పడాల శ్రీరాములు,ఆకారపు సరోత్తం రెడ్డి, కోడం అజయ్, బోయిని భూమయ్య, జోగుల రమేష్ , రుద్రారపు నర్సయ్య, గుడ్ల వెంకటేష్, వేముల స్నేహ,మాడూరి పృథ్వీ,మందల రమేష్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పుట్టా మధూ.. నోరు అదుపులో పెట్టుకో..

### మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్ ఫైర్

**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్‌రోడ్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ పుట్ట మధు సిబిఐ భయంతోనే ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నాడు అనిగట్టు వామన్‌రావు దంపతుల హత్యకేసుకు సంబంధించి సిబిఐ విచారణకు హాజరైన పుట్ట మధుకంగుతిన్నారని, తన రాజకీయ ఉనికి కోల్పోతాననే ఫ్రస్ట్రేషన్‌లోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని వందల కోట్ల రూపాయల నిధులతో శ్రీధర్‌బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే, ఆ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే పుట్ట మధు మతిభ్రమించి మాట్లాడుతున్నారని గతంలో ఒక విధంగా మాట్లాడిన పుట్ట మధు.. ఇప్పుడు మళ్లీ "వెర్రిలేసిన కుక్కలా" వ్యవహరిస్తూ తమ నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మాఫియా చరిత్ర నీది.. అభివృద్ధి లక్ష్యం మాదినిరుద్యోగ నిర్మూలనే లక్ష్యంగా రోజుకు 20 గంటలు శ్రమిస్తూ, పరిశ్రమలు, పెట్టుబడులను తెలంగాణకు తీసుకురావడానికి కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబును విమర్శించే స్థాయి, అర్హత పుట్ట మధుకు లేదని పద్ధతి మార్చుకోవా40 ఏళ్లుగా కాంగ్రెస్ కుటుంబాన్ని మంథని ప్రజలు ఎందుకు ఆదరిస్తున్నారో పుట్ట మధు ఆత్మవిమర్శ చేసుకోవాలని శ్రీపాదరావు, శ్రీధర్‌బాబు కుటుంబానికి మంథని ప్రజలు పదేపదే ఎందుకు పట్టం కడుతున్నారో ప్రజల తీర్పే సమాధానమని అన్నారుఇకనైనా పద్ధతి మార్చుకుని నోరు అదుపులో పెట్టుకోవాలని, లేదంటే పుట్ట మధు వ్యాఖ్యలకు ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే, మాజీ జెడ్పీ చైర్మన్ అనే గౌరవ పదవులను కించపరిచేలా మాట్లాడటం మానుకోవాలని మంథని నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని,శ్రీధర్‌బాబు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని కాంగ్రెస్ శ్రేణులంతా ఆయన వెంటే నడుస్తారని తొట్ల తిరుపతి యాదవ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉప అధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, రామగిరి మండల బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కండె పోషం,పన్నూర్ సర్పంచ్ చిందం,మహేష్ నవాబ్ పేట సర్పంచ్ రొడ్డ మౌనిక కుమార్ సర్పంచ్ ఆదివారం పేట సర్పంచ్ ఇల్లందుల సంజీవ్,నాగ పల్లి సర్పంచ్ కొండవేణ దివ్య సుధాకర్, కాలేశ్వరం దేవస్థానం డైరెక్టర్ కాటం సత్యం,మాజీ సర్పంచ్ లు తీగల సమ్మయ్య,ఎరుకల బాబురావు,పెద్దపల్లి జిల్లా యూత్ నాయకుడు గొర్రె నరేష్ యాదవ్,జిల్లా యూత్ నాయకుడు గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## తాతకు తగ్గ మనవడు మిద్దె వినీత్

**ప్రజా పక్షం/వేములవాడ:** ఒగ్గు కథ పితామహుడు, ఒగ్గు కథ రెండు అంతరాలు దాటించి ఖ్యాతి సాధించిన మిద్దె రాములు మనమడు మిద్దె వినీత్ తాతకు తగ్గ మనవడిగా పేరు తెచ్చుకుని, ఒగ్గు కథ ద్వారా తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిచెప్పిన మిద్దె వినీత్‌ను వేములవాడలో ఘనంగా సన్మానించారు. నాడు ఒగ్గు కథతో గ్రామం నుండి మొదలైన ప్రదర్శనలతో దేశ విదేశాలలో, అంతర్జాతీయ స్థాయిలో కళను ప్రదర్శించి వేములవాడ పేరును మిద్దె రాములు నిలబెట్టారు. అదే బాటలో పయనిస్తూ, ఇటీవల అమెరికాలోని సిలికాన్ ఆంధ్ర ఓక్లాండ్ మహాసభ వేదికపై ఒగ్గు కథ ప్రదర్శన ఇచ్చి స్వగ్రామం వేములవాడకు తిరిగి వచ్చిన మిద్దె వినీత్‌తో పాటు కీ.శే. మిద్దె రాములు తనయుడు మిద్దె పరశురాములును బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణం: ఎస్‌పి బి.గితే

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** జిల్లా పోలీస్ కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా, పచ్చదనంతో ఆహ్లాదకరమైన వాతావరణంగా తీర్చిదిద్దడం ద్వారా పోలీస్ సిబ్బందితో పాటు కార్యాలయానికి వచ్చే ప్రజలకు సైతం మంచి వాతావరణం కల్పించవచ్చని జిల్లా ఎస్‌పి మహేష్ బి.గితే సూచించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన పరిశుభ్రత, వనమహోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పిపాల్గొని పోలీస్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా కార్యాలయ పరిసరాల్లోని చెత్త, పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని అన్నారు. తీర్చిదిద్దారు.అనంతరం కార్యాలయ ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు మధుకర్, సురేష్, రమేష్, సి.ఐ లు మొగిలి, మధుకర్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, ఆర్.ఎస్.ఐ లు రాజు, శ్రవణ్ , సాయి కిరణ్, దిలీప్,రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పులబాధతో బలవన్మరణం..

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** బతుకు దెరువు కోసం విదేశానికి వెళ్ళి నాలుగుసంవత్సరాలు అయింది.బండలింగంపల్లి గ్రామానికి చెందిన కుతాడి రజనికాంత్(23) అప్పులు చేసి గల్ఫ్‌కు వెళ్ళడంతో అప్పులు ఎక్కువై బలవన్మరనానికి పాల్పడ్డ సంఘటన శుక్రవారం రాత్రి ఉరివేసుకున్నట్టుగా పోలీసులు ఘటన స్థలానికి వెళ్ళి పంచనామా నిర్వహించారు.ఇద్దరి అక్కల వివాహానికి అప్పులు అయ్యాయని యువకుడు ఉరివేసుకున్నాడు.తీవ్ర మనోవేదనకు గురై తన ఇంట్లోనే చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకున్న సంఘటన బండలింగంపల్లిలో చోటు చేసుకుంది.అప్పుల గురించి ఆలోచిస్తూ,రుణం ఎలా తీర్చాలన్న దిగులుతో జీవితంపై విరక్తి చెందాడు.దీంతో తల్లిదండ్రులు కుతాడి భూమవ్వ ,తండ్రి దేవయ్య దరఖాస్తు ఇవ్వగా పోలీసులు కేసునమోదు చేశామని మీడియాతో ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమేశ్‌గౌడ్ తెలిపారు.

## జిఒనం.97ను రద్దు చేయాలి




**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటీకరణ చేయకుండా ఆపాలని శక్తి స్కీమ్‌ను వెనక్కి తీసుకోవాలని ఎస్బిటెట్ కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు మల్యాల రాకేశ్, విద్యార్థులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్న పాలిటెక్నిక్ విద్యను తీసేసే విధంగా విద్యను పూర్తిగా ప్రైవేట్ వ్యక్తుల చేతిలో పెట్టే విధంగా స్కిల్ ఇండియా పేరుతో చేస్తున్న కుట్రను మానుకోవాలని అన్నారు. శక్తి స్కీమ్ పేరుతో ఎస్బిటెట్ తొలగించే విధంగా విద్యార్థులను మరింత ఉన్నత చదువకు వెళ్లనివ్వకుండా అందరినీ లేబర్‌ల వలే తయారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. పాలిటెక్నిక్ విద్యను నీరు గార్చే జీ.ఓ.97ను వెంటనే రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చిప్ప యోగేశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి, విగ్నేశ్, విష్ణు, వంశీ, ఆకాశ్, యశ్వంత్, అజయ్, చరణ్, శివ, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## మానవతను చాటుకున్న గాయత్రి విద్యాసంస్థల విద్యార్థులు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** పెద్దపల్లి లో ఇటీవల బసంత్ నగర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెద్దపల్లి జిల్లాలోని చీకురాయికి చెందిన పింకాశి సతీష్ కుటుంబాన్ని గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పరామర్శించడం జరిగింది. గాయత్రి విద్యానికేతన్,గాయత్రి జూనియర్ కళాశాల , గాయత్రి డిగ్రీ అండ్ పిజికళాశాల విద్యార్థులు నుండి సేకరించిన విరాళాల 32,000 రూపాయలను గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ చేతుల మీదుగా పింకాశి సతీష్‌కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాయత్రి కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజాపక్షం/ధర్మపురి:** తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు రాయపట్నం గ్రామంలో శనివారం సర్పంచ్ రాందేని మొగిలి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి కనకయ్య, ఉప సర్పంచ్ చిలుక రామన్న, వార్డు సభ్యులు కంద్రపు లక్ష్మణ్,అప్పని లక్ష్మణ్, గురువయ్య, తనుగుల తిరుపతి,ముక్కర కుమార్, డేవిడ్,వెంకటేష్, రేషన్ డీలర్ గోపతి వెంకటేశ్వర్లు,గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం

**ప్రజాపక్షం/మల్లాపూర్:** మండల కేంద్రంలో పాటు పాతధామరాజుపల్లి కుస్తాపూర్ ,రత్నాపూర్ గ్రామాల్లోని పాఠశాలల్లో పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని రాష్ట్ర అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల కోసం అమలు చేస్తున్న ఆరోగ్య పథకంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా చొరవ చూపాలని అన్నారు.ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు డిజిటల్ హెల్త్ కార్డులను జారీ చేయాలని,సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో పూర్తిస్థాయి వైద్యం ఉచితంగా అందించేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాజేష్, జిల్లా కార్యదర్శి నలీన్ కుమార్,హరీష్,కెజిబివిప్రిన్సిపల్ శ్రీలత, మహిళ ఉపాధ్యాయులు ఉమాదేవి,అమర జ్యోతి,ప్రేమల,తదితరులు ఉన్నారు.

## మహిళలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట గ్రామంలో శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మహిళలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, స్థానిక సర్పంచ్ కాశిరెడ్డి భాస్కర్,గూడ శ్రీకాంత్ రెడ్డి, బుస రాజేశ్వర్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించి పరిహారం చెల్లించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్



**ప్రజాపక్షం / గంగాధర :** గంగాధర మండలంలోని నారాయణపూర్ గ్రామంలో నారాయణపూర్ రిజర్వాయర్ ఆనుకొని ఉన్న నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించి వారికి నష్ట పరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. శనివారం గ్రామస్థులు గంగాధర మండల కేంద్రానికి ర్యాలీగా వచ్చి రాస్తా రోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాన్ వెస్లీతో పాటు జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పాల్గొని గ్రామస్థులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలతో గ్రామ ప్రజలు రోడ్డేక్కే దుస్థితి రావడం విచారకరమన్నారు. రెండు దశాబ్దాలుగా ఇక్కడ నివసిస్తున్న కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుననారని అన్నారు. గ్రామ ప్రజల దీక్షలను సందర్శించి వారి న్యాయబద్ధమైన డిమాండ్‌ను దీక్షలను విరమించే ప్రయత్నం చేయాలని సూచించారు. న్యాయమైన హక్కులు, డిమాండ్ల కోసం చేస్తున్న ఉద్యమాన్ని రాజకీయం చేయడం సరికాదని హితవు పలికారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి సత్వర పరిష్కారం చూపాలని లేనిపక్షంలో రాజకీయ పార్టీలు జోక్యం చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి.రాజేశం, డి.నరేశ్ పటేల్, నాయకులు శివ, నారాయణపూర్ గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై సమగ్ర చర్చ

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 23ఆగష్టు,2026 ఆదివారం, వరంగల్ ప్రెస్ క్లబ్, హన్మకొండ లో జరిగే బహిరంగ చర్చ వేదిక కరపత్రాలు పెద్దపల్లి లోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరణ చేశారు.ఈ సందర్బంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విద్యార్థులు, యువత, ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు చేసిన త్యాగాలు చారిత్రాత్మకమైనవని అన్నారు . వేలాది మంది ఉద్యమకారుల పోరాటం, అమరవీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ సమస్య, యువతకు ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ వంటి కీలక అంశాలు పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని జిల్లా కమిటీ ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యమకారుల హక్కులు, నిరుద్యోగ యువత సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థలో అవసరమైన మార్పులపై ప్రభుత్వం సమగ్రంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.రాష్ట్ర కార్యదర్శి గాండ్ల మల్లేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఉద్యోగుల కమిటీ ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్న నేపథ్యంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన ఉదయం 11 గంటలకు వరంగల్ ప్రెస్ క్లబ్, హన్మకొండలో నిర్వహించనున్న బహిరంగ చర్చా–వేదిక" ఉద్యమకారులు , నిరుద్యోగ యువత, విద్యార్థులు, మేధావులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ మాట్లాడుతూ...ఉద్యమకారులకు ఉపాధి, ఇళ్ల స్థలాలు, నిరుద్యోగులకు ఉపాధి కల్పన, ఖాళీ పోస్టుల భర్తీ, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థ బలోపేతం, ఉద్యోగుల సమస్యల పరిష్కారం తదితర అంశాలపై బహిరంగ చర్చ జరుగుతున్నదని పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, విద్యార్థి, యువజన, మహిళలు హాజరై విజయవంతం చేయాలనీ కోరారు.కంపల్లి అంజన్న,కెరాజు,మంచినీళ్ల లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎక్మో చికిత్సతో గుండె వైఫల్య బాధితురాలికి పునర్జన్మ



**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** ప్రసవ సమయంలో తీవ్రమైన గుండె వైఫల్యానికి (పరపార్ధమ్ కార్డియోమయోపతి) గురై బహుళ అవయవాలు విఫలమైన 23 ఏళ్ల యువతికి హైదరాబాద్ హైటెక్ సిటి యశోద హాస్పిటల్స్ వైద్యులు పునర్జన్మ ప్రసాదించారు. శనివారం కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా.దామోదర్ రెడ్డి గౌనీ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ప్రసవ సమయంలో సదరు బాధితురాలు తీవ్ర గుండె వైఫల్యం, కార్డియాక్ అరెస్ట్‌కు గురి కావడంతో అత్యవసరంగా ఆసుపత్రిలో చేర్పించినట్లు తెలిపారు. డా.దామోదర్ రెడ్డి గౌనీ నేతృత్వంలో కార్డియాలజీ, క్రిటికల్ కేర్ వాస్క్యులర్ సర్జరీ, ప్రసూతి స్త్రీ రోగ, నెఫ్రాలజీ వైద్య బృందాలు సమన్వయంతో వ్యవహరించి అత్యాధునిక ఎక్మో లైఫ్ సపోర్ట్ వ్యవస్థ ద్వారా అత్యవసర చికిత్స అందించినట్లు చెప్పారు. క్లిష్ట పరిస్థితుల నుంచి పూర్తిగా కోలుకున్న తల్లిబిడ్డలిద్దరినీ సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ చేశామని తెలిపారు. బహుళ అవయవ వైఫల్యంతో కూడిన క్లిష్టమైన ప్రసూతి కేసులో ఎక్మో వంటి అధునాతన సాంకేతికత ప్రాణాలను కాపాడడంలో ఎంతో కీలకమని వివరించారు. 11 ఏళ్ల సుదీర్ఘ అనుభవం కలిగిన ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా.దామోదర్ రెడ్డి గౌనీ సేవలందిస్తున్న యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీ 2000 పడకలతో జేసీఐ గుర్తిం పు పొంది అంతర్జాతీయ స్థాయి క్వాటర్నరీ కేర్ సేవలను తెలుగు రాష్ట్రాల ప్రజలకు అందిస్తోందని ప్రతినిధులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే సకల సౌకర్యాలు



**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు సకల సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య అందుతుందని సర్పంచ్ గడ్డం రాజేశం అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం జిల్లెల్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన షూలను అందజేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గడ్డం రాజేశం,పాఠశాల చైర్మన్ యేట రజిత ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు షూలను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం రాజేశం మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి సౌకర్యాలు, సంక్షేమానికి కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.అనంతరం పాఠశాల చైర్మన్ యేట రజిత మాట్లాడుతూ.. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం అభినందనీయమని, పాఠశాల సమగ్ర అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కుల్ల రాజేందర్,జినుకల వెంకటేష్,రుద్రవేణ రమ్యతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు,ఉపాధ్యాయ బృందం ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కేంబ్రిడ్జ్ ప్రైమరీ చెక్‌పాయింట్‌లో ఎక్స్‌ఫ్లోరికా విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం / కొత్తపల్లి :** మే 2026లో నిర్వహించిన కేంబ్రిడ్జ్ ప్రైమరీ చెక్‌పాయింట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కరీంనగర్‌లోని జ్యోతినగర్ ఎక్స్‌ఫ్లోరికా ప్రీమియం స్కూల్ విద్యార్థులను పాఠశాల యాజమాన్యం శనివారం ఘనంగా సత్కరించింది. విద్యార్థులు ఇంగ్లీష్, గణితం, సైన్స్ విభాగాల్లో అద్భుతమైన ఫలితాలు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. అంతర్జాతీయ స్థాయిలో ఎక్స్‌ఫ్లోరికా విద్యార్థులు సైన్స్‌లో 30వ స్థానం, గణితంలో 32వ స్థానం, ఇంగ్లీష్‌లో 32వ స్థానం మూడు విభాగాల్లోనూ 100 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సత్కార కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డా.ఇ.ప్రసాద్ రావు విద్యార్థులను సత్కరించి వారి అత్యుత్తమ ప్రతిభకు గుర్తింపుగా కేంబ్రిడ్జ్ నుంచి అందిన ధృవ పత్రాలను అందజేశారు. పాఠశాల డైరెక్టర్లు రష్మిత, అనుకర్ రావు, ప్రసూన, వియుయం ప్రసాద్, రాకేశ్ ప్రాచీ, వినోద్ రావు, ప్రిన్సిపల్ శర్మిష్ట విద్యార్థులను అభినందిస్తూ వారి కృషి,పట్టుదల ప్రతిభను ప్రశంసించారు.

## జిఓ 97ను రద్దు చేయాలి

**ప్రజాపక్షం / కరీంనగర్ టౌన్ :** పాలిటెక్నిక్ విద్యను ప్రైవేటీకరణ చేయకుండా ఆపాలని శక్తి స్కీమ్‌ను వెనక్కి తీసుకోవాలని ఎస్బీటెట్ కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు మల్యాల రాకేశ్, విద్యార్థులు మాట్లాడుతూ శక్తి స్కీమ్ పేరుతో ఎస్బీటెట్ తొలగించే విధంగా విద్యార్థులను మరింత ఉన్నత చదువకు వెళ్లనివ్వకుండా అందరినీ లేబర్‌ల వలే తయారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. పాలిటెక్నిక్ విద్యను నీరు గార్చే జిఓ97ను వెంటనే రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలోఎబివిపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నగర కార్యదర్శి చిప్ప యోగేశ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి, విగ్నేశ్, విష్ణు, వంశీ, ఆకాశ్, యశ్వంత్, అజయ్, చరణ్, శివ, సూర్య పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంత్రి కావాలని తిరుమలలో మొక్కు

**ప్రజాపక్షం / చొప్పదండి :** చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకి రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రి పదవి దక్కాలని కోరుకుంటూ శనివారం చొప్పదండి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్లాల అఖిల్ తిరుమలలో అలిపిరి మెట్ల మార్గం ద్వారా తిరుమలేశుని దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అఖిల్ మాట్లాడుతూ మా నాయకుడు మేడిపల్లి సత్యం అన్నకు మంత్రి పదవి రావాలని ఆ వెంకటేశ్వర స్వామిని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నానని తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన యువకులు

**ప్రజాపక్షం / జమ్మికుంట :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో శనివారం పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కౌన్సిలర్ ఒగ్గు రమేశ్ 28వ వార్డులోని యువకులను ప్రోత్సహిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులై మొగ్గు చూపిన వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకర రమేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఒగ్గు రమేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్‌లో చేరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కాంగ్రెస్ నాయకులు ఎగిత అశోక్, వార్డు అధ్యక్షులు లింగంపల్లి అన్వేష్, కొత్తగా పార్టీలో చేరిన గాదే శ్రీధర్, లింగంపల్లి అభిలాష్ ఠాకూర్, శివ కుమార్, గోగికారి సాయికుమార్, రాం పూర్ణచందర్ , రామ్‌లక్ష్మణ్, మూడెం రంజిత్, దాసారపు వాసు తదితరులు ఉన్నారు.

## రక్తదానం ప్రతీఒక్కరి సామాజిక బాధ్యత

**ప్రజాపక్షం / కొత్తపల్లి :** సిరాతో రాసే అక్షరం కాగితానికే పరిమితం కావచ్చు కానీ దానంగా ఇచ్చే రక్తబొట్టు మరొకరికి ఆయువునిస్తుందని గాలిపెల్లి కుమార్ అన్నారు. చిరంజీవి జన్మదిన వారోత్సవాల సందర్భంగా హైదరాబాద్ చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో కరీంనగర్‌కు చెందిన సమాజ సేవకులు మెగా యూత్ ఫోర్స్ గాలిపెల్లి కుమార్ 56వ సారి రక్తదానం చేసి చిరంజీవి మీద ఉన్న అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూఎవరికి ఎక్కడ రక్తం కావాల్సి వచ్చినా చిరంజీవి సేవా సంఘాన్ని సంప్రదిస్తే వెంటనే స్పందించి రక్తాన్ని అందజేస్తామని తెలిపారు. ఈ శిబిరంలో అఖిల భారత చిరంజీవి అధ్యక్షులు రవణం స్వామి నాయుడు, తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షుడు వేల్పుల వెంకటేశ్, గోపరాజు శ్రీనివాస్, మెగా ఫోర్స్ తెలంగాణ కన్వీనర్ కసా రాజు, మెగా యూత్ ఫోర్స్ ఉత్తర తెలంగాణ కన్వీనర్ మిడిదొడ్డి కపిల్ మాధవ పాల్గొని రక్తదానం చేసిన కుమార్‌కు అభినందించారు.

## సర్పంచ్‌కు రేపా సన్మానం

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని బొప్పాపురం గ్రామసర్పంచ్ ఇల్లెందుల గీతాంజలి శ్రీనివాస్‌రెడ్డికి రేపా సంఘం సభ్యులు వారిని శాలువాతో గౌరవంగా శనివారం సత్కరించారు.అదే విధంగా రాజబహుదుర్ రామరెడ్డి 157 వ జయంతిని పురస్కరించుకుని ఆయనకు నివాళి అర్పించారు.రేపా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రేపా సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్ నాగలక్ష్మికి మాతృవియోగం

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి తల్లి కట్కం గంగమ్మ (88) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ గంగమ్మ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం నాగలక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అర్హులైన ప్రతీ కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అర్హులైన ప్రతి కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తుందని రేగుంట గ్రామ సర్పంచ్ తీట్ల లహరి రాజేష్, ఉప సర్పంచ్ గణవేని నందిని మల్లేష్ అన్నారు. ఈ మేరకు శనివారం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డు పంపిన కార్యక్రమంలో వేర్వేరుగా పాల్గొని గ్రామంలోని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. జిపిఒ రాములు రేషన్ డీలర్ బొమ్మిన పావని,మహేష్ స్వామి రేషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు పై అనేక వసతులు ఏర్పాటు చేయడం కాకుండా వారిపై ప్రత్యేక వాయిస్తున్నట్టు సుల్తానాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత షూస్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని దర్గానగర్ ప్రైమరీ స్కూల్లో పిల్లలకు వైస్ చైర్మన్ అంతటి పుష్పలత విద్యార్థిని విద్యార్థులకు షూ పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారికి కావలసిన అన్ని వసతులు ఏర్పాటు చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**ప్రజాపక్షం / చొప్పదండి :** చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలోని అక్షయ హైస్కూల్‌లో శ్రీ వరుణ్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డా.గంగాజల, డా.ఎం.కుమార్ విద్యార్థులు, గ్రామస్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ కళ్లను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు, ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రగతి ఫలాలు ప్రతి గడపకు అందజేస్తాం

### హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జీ వొడితెల ప్రణవ్

**ప్రజాపక్షం / వీణవంక :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన కొనసాగుతుందని కాంగ్రెస్ ప్ర భుత్వం అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ప్రగతి ఫలాలు అందజేస్తుందని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జీ వొడితెల ప్రణవ్ స్పష్టం చేశారు. శనివారం వీణవంక మండలం బేతిగల్, వల్బాపూర్, నర్సింగాపూర్, లస్మక్కపల్లి, వీణవంక, రామకృష్ణాపూర్, కొండపాక, హిమ్మత్‌నగర్, శ్రీరాములపేట, నర్సింహులపల్లి, చల్లూరు, మామిడాలపల్లి, ఎల్బాక, గంగారం, బొంతుపల్లి, ఘన్ముక్ల, మల్లన్నపల్లి గ్రామాలలో 19 లక్షల విలువ చేసే 49 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆపద సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమను ఆదుకుంటుందని లబ్దిదారులు స ంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దే శాయిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వొడితెల ప్రణవ్ మాట్లాడుతూ గడిచిన రెండున్నర సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఇంటికి స ంక్షేమం, అభివృద్ధి విషయంలో న్యాయం చేశామని అన్నా రు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్, ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి అక్కడ ఉన్న విద్యాసంస్థలు సందర్శించి విద్యార్థులకు ఇప్పుడు అందిస్తున్న విద్యతో పాటు ఇ ంకా మెరుగైన మౌళిక వసతులు అందించేలా కృషి చేస్తే తె లంగాణ విద్యాసంస్థ దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తుంద నే భయంతో ఆపేశారని ఇది బిజెపి పార్టీకి తగదని హెచ్చరించారు. ఈ సమావేశంలో వీణవంక మండల అధ్యక్షుడు ర ఘుపాల్ రెడ్డి, మండల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, వి విధ గ్రామాల సర్పంచ్‌లు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్థీనియం కలుపుతో పంటలకే కాదు..ప్రాణాలకూ ప్రమాదమే

**ప్రజాపక్షం/ముత్తారం :** పార్థీనియం (వయారిభామ) కలుపు మొక్కల వల్ల పంటలకే కాకుండా మనుషులు,పశువుల ఆరోగ్యానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని వ్యవసాయ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. శనివారం ముత్తారం మండలం ఖమ్మంపల్లి రైతువేదికలో శ్రీ కొండా లక్ష్మ ణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం పెద్దపల్లి వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పార్థీనియం నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కేవీకే వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డాక్టర్ టి. వినోద్ కుమార్, సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్నలు మాట్లాడుతూ.. పత్తి, కంది పంటలతో పాటు పొలం గట్లపై పార్థీనియం కలుపు విపరీతంగా పెరుగుతోందని పేర్కొన్నారు. దీనివల్ల పంట దిగుబడి సుమారు 35 శాతం వరకు తగ్గే ప్రమాదం ఉందన్నారు.ఈ కలుపు మొక్కలు భూమిలోని పోషకాలను, నీటిని వేగంగా పీల్చుకుంటూ ప్రధాన పంట ఎదుగుదలను దెబ్బతీస్తాయని వివరించారు.మనుషుల్లో ఈ మొక్కల వల్ల చర్మ సంబంధిత అలర్జీలు (డెర్మటైటిస్), శ్వాసకోశ ఇబ్బందులు (ఆస్తమా) తలెత్తుతాయని శాస్త్రవేత్తలు తెలిపారు. పశువులు ఈ గడ్డిని మేయడం వల్ల అవి ఇచ్చే పాలు చేదుగా మారే అవకాశం ఉందన్నారు. రైతులు ఎప్పటికప్పుడు ఈ మొక్కలను గమనించి, పూత రాకముందే వేళ్లతో సహా పీకి నిప్పు పెట్టాలని సూచించారు. పార్థీనియం నిర్మూలనకు రసాయనిక నివారణ చర్యల కింద లీటర్ నీటికి తగిన మోతాదులో 2, 4D లేదా గ్లైఫోసేట్ వంటి కలుపు నాశక మందులను కలిపి పిచికారీ చేయడం ద్వారా దీనిని అరికట్టవచ్చని శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు.మండల వ్యవసాయ అధికారి,వ్యవసాయ విస్తరణ అధికారులు మండల పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో విజయవంతంగా యూరాలజీ శస్త్రచికిత్స



**ప్రజాపక్షం/పెద్దపల్లి :**పెద్దపల్లి జిల్లా చందపల్లి గ్రామానికి చెం దిన 59 సంవత్సరాల మహిళ మూత్ర విసర్జన సమయంలో మంట తో పెద్దపల్లి జిల్లా ఆసుపత్రికి రాగా, వైద్యులు పరీక్షలు నిర్వహించగా,ఎడమ వైపు కిడ్నీలో దీర్ఘకాలంగా కిడ్నీలో రాళ్లు ఉండటంతో ఆ కిడ్నీ పనితీరు పూర్తిగా దెబ్బతిందనీ, శరీరంలో ఉండటం వలన భవిష్యత్తులో ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉండటంతో, ఈరోజు ఆ నాన్‌ఫంక్షనల్ కిడ్నీని ద్వారా విజయవంతంగా తీసివేయడం జరిగినది.ప్రస్తుతం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.పెద్దపల్లి జిల్లా నిమ్మనపల్లి గ్రామానికి చెందిన 46 సంవత్సరాల మహిళకు నెల రోజుల క్రితం కిడ్నీలో రాళ్లు ఉండటంతో డిజె స్టంట్ వేయడం జరిగింది.ఆమెకు డిజె స్టంట్ రిమూవల్ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించడం జరిగినది. ఈ రెండు శస్త్ర చికిత్సలలో యురాలజిస్ట్ డాక్టర్ సంతోష్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్,డాక్టర్ రాము, అనేసస్తేషియా డాక్టర్ భవాని,డాక్టర్ స్వాతి మరియు డాక్టర్ కృష్ణవేణి లు పాల్గొన్నారు.ఈ విజయవంతమైన శస్త్ర చికిత్సలలో పాల్గొన్న వైద్య బృందాన్ని ఓటి సిబ్బందిని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు.పెద్దపల్లి జిల్లా మరియు పరిసర ప్రాంత ప్రజలు ఇటువంటి అరుదైన సేవలను వినియోగించుకోగలరని జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆయిల్‌పామ్ సాగుతో పెరుగుతున్న రైతుల ఆదాయం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లా: పెద్దపల్లి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు పట్ల రైతుల్లో ఆసక్తి, నమ్మకం రోజురోజుకూ పెరుగుతోంది. నాలుగు సంవత్సరాల క్రితం ఆయిల్‌పామ్ తోటలను ప్రారంభించిన రైతులు ప్రస్తుతం మంచి దిగుబడులు, స్థిరమైన ఆదాయాన్ని పొందుతున్నారు. దీంతో పలువురు రైతులు ఇతర పంటల సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, ఆయిల్‌పామ్ విస్తీర్ణాన్ని పెంచుకుంటున్నారు.ఆయిల్‌పామ్ పంటలో గెల నెలకు ఒకసారి లేదా సుమారు నెలన్నర వ్యవధిలో కోతకు వస్తుండటంతో రైతులకు తరచూ ఆదాయం లభిస్తోంది. దీంతో రైతులు ఆయిల్‌పామ్‌ను “నెల నెలా ఆదాయం అందించే పంట”, రైతు కుటుంబానికి “నెలవారీ జీతం లాంటి స్థిరమైన ఆదాయాన్ని అందించే పంట”గా భావిస్తున్నారు. రైతుల ఆదాయాన్ని పెంచే పంటల్లో ఆయిల్‌పామ్‌కు ప్రత్యేక స్థానం ఉందని వారు పేర్కొంటున్నారు.ప్రస్తుతం ఆయిల్‌పామ్ ధర టన్నుకు రూ.2 3,488గా ఉంది. పెద్దపల్లి జిల్లాలో ఇప్పటికే కోతకు వచ్చిన తోటల్లో మొదటి సంవత్సరం నుంచే ఎకరాకు సుమారు 4 నుంచి 5 టన్నుల వరకు దిగుబడి సాధిస్తున్న రైతులు ఉన్నారు. తోటలను శాస్త్రీయ పద్ధతుల్లో సక్రమంగా నిర్వహించడం, తగినంత నీరు, ఎరువులు, మల్చింగ్, అంతర పంటల సాగు వంటి చర్యలు చేపడితే 5వ, 6వ సంవత్సరాల్లో ఎకరాకు 6 నుంచి 8 టన్నుల వరకు దిగుబడి సాధించ అవకాశం ఉందని ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు.ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించేందుకు ఉద్యాన శాఖ ద్వారా రైతులకు పలు రకాల ప్రభుత్వ సహాయాలు అందుతున్నాయి.ఆయిల్‌పామ్ మొక్కల నాటేందుకు సబ్సిడీతో పాటు డ్రిప్ ఇరిగేషన్‌కు ఆర్థిక సహాయం అందిస్తున్నారు .అదేవిధంగా తోటల ప్రారంభ దశలో రైతులకు నాలుగు సంవత్సరాల పాటు నిర్వహణ మరియు అంతర పంటల సాగుకు ఎకరాకు సంవత్సరానికి రూ.4,200/ చొప్పున సహాయం అందిస్తున్నారు.పెద్దపల్లి జిల్లాలోని నేలలు, వాతావరణ పరిస్థితులు ఆయిల్‌పామ్ సాగుకు అనుకూలంగా ఉండటంతో ఈ పంటకు మంచి భవిష్యత్తు ఉందని ఉద్యాన శాఖ అధికారులు తెలిపారు. ముఖ్యంగా నీటిని పొదుపుగా వినియోగించుకునే డ్రిప్ విధానం, శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా రైతులు దీర్ఘకాలికంగా అధిక ఆదాయాన్ని పొందవచ్చని సూచించారు.ఇప్పటికే ఆయిల్‌పామ్ సాగు చేసి మంచి ఫలితాలు పొందుతున్న రైతులను ఆదర్శంగా తీసుకుని, అనుకూలమైన భూములు మరియు నీటి వనరులు ఉన్న రైతులు ఆయిల్‌పామ్ సాగును చేపట్టాలని జిల్లా ఉద్యాన , పట్టు పరిశ్రమల శాఖ అధికారి గడ్డం శ్యాం ప్రసాద్ తెలిపారు.

## అవినీతి పంచాయతీ కార్యదర్శిపై జెడ్‌పి డిప్యూటీ సిఇఓ విచారణ

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండలంలోని రాజాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పాషాపై వచ్చిన అవినీతి ఆరోపణలపై మండల పరిషత్ కార్యాలయంలో శనివారం కరీంనగర్ జెడ్‌పి డిప్యూటీ సిఇఓ పవన్ కుమార్ విచారణ చేపట్టారు.రాజాపూర్ గ్రామంలో ఇంటి అనుమతులు,కొత్త పెన్షన్ లు ఇప్పిస్తామని డబ్బులు తీసుకున్నాడని పలువురు జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు.ఇటీవల రాజాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో హుజురాబాడిఎల్‌పిఓ శ్రీనివాస్ విచారణ చేపట్టగా ఆరోపణలు ఎదుర్కున్న కార్యదర్శి పాషా హాజరు కాలేదు జిల్లా కలెక్టర్ విచారణకు రావాలని ఆదేశించిన రాకపోవడంతో పాషాను సస్పెండ్ చేశారు.మరోసారి విచారణ చేపట్టాలనిజెడ్‌పి డిప్యూటీ సిఇఓపవన్ కుమార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించడంతో శంకరపట్నం మండల పరిషత్ కార్యాలయనికి చేరుకొని గతంలో విచారణ చేసిన రికార్డులను పరిశిలించారు.విచారణకు అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న పంచాయతీ కార్యదర్శి పాషా రాకపోవడంతో నివేదికను జిల్లా కలెక్టర్ కు అందించనున్నట్లు జెడ్‌పి సిఇఓ తెలిపారు.

## రెండు కుటుంబాలు బహిష్కరణ

**ప్రజాపక్షం / రామడుగు :** సాంకేతిక పరిజ్ఞానంలో ప్రపంచ దేశాలతో పోటీ పడుతున్న తరుణంలో గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా కుల బహిష్కరణ పేరుతో మానసిక వేదనకు గురిచేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు ఇంకా జరుగుతున్నాయనడానికి నిదర్శనమే రామడుగు గౌడ సంఘంలో ఏర్పడిన వివాదం. వివరాల్లోకెళితే మండల కేంద్రానికి చెందిన పొన్నం రామలక్ష్మి అనే మహిళకు గ్రామంలోని తాటి వనంలో సర్వే నంబర్ 99/ఏ/1 లో 6 ఎకరాల 33 గుంటలు పట్టా భూమి ఉంది. అయితే గౌడ సంఘం సభ్యులు పొన్నం రామలక్ష్మి వారసుల అనుమతి లేకుండా సంఘానికి ఆ భూమిని పట్టా చెయ్యాలని స్థానిక తహసీల్దార్‌ను కోరారు. విషయం తెలుసుకున్న పొన్నం రామలక్ష్మి వంశస్తులు పంజాల కుటుంబీకులు ఆ రిజిస్ట్రేషన్‌ను అడ్డుకున్నారు. దీంతో కక్ష పెంచుకున్న గౌడ సంఘం సభ్యులు పొన్నం, పంజాల కుటుంబాలను గౌడ కులం నుంచి బహిష్కరించినట్లుగా తీర్మాణం చేసుకొని వాట్సప్ గ్రూప్‌లో ప్రచారం చేశారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు కుల బహిష్కరణకు గురి చేసిన గోనెపల్లి రాజయ్య, గోనెపల్లి దినేష్, అనుపురం శ్రీనివాస్, అనుపురం అనిల్, అనుపురం పరశురాములుపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై కె.రాజు కేసు నమోదు చేశారు.

## అభివృద్ధి పనులు చేపట్టాలని వినతి

**ప్రజాపక్షం/రామగుండం :** రామగుండం నగరపాలక 29వ డివిజన్ లింగాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతూ నగరపాలక ఇన్‌ఛార్జి కమిషనర్ జె.అరుణశ్రీకి శనివారం వినతిపత్రం అందజేసినట్లు కార్పొరేటర్ నిమ్మరాజుల రజని రవి తెలిపారు. బస్టాప్ నుంచి ఎస్.సి.కాలనీ పోచమ్మ గుడి వరకు, మినరల్ వాటర్ ప్లాంటు వరకు, పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు భూగర్భ మురుగు కాలువలు, సిమెంటు రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా సింగరేణి సహకారంతో నూతనంగా నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంటుకు విద్యుత్తు సరఫరాకై మీటర్ కనెక్షన్ మంజూరు చేయాలని, ఆర్వో ప్లాంటు ప్రారంభోత్సవానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కమిషనర్‌ను కోరినట్లు కార్పొరేటర్ రజని తెలిపారు.

## బండ వసంత రెడ్డికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శ



**ప్రజాపక్షం/ముత్తారం :** అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్‌లోని తన నివాసంలో విశ్రా ంతి తీసుకుంటున్న కా టారం మండలానికి చెం దిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ వసంత రెడ్డిని మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకులు పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు.వసంత రెడ్డి నివాసానికి వెళ్లిన పుట్ట మధూకర్ ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయన త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.వసంత రెడ్డిని పరామర్శించిన వారిలో పుట్ట మధూకర్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి, ముత్తారం సర్పంచ్ సుధాటి రవీందర్ రావు,సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి తో పాటు తదితరులు ఉన్నారు.

## ఫార్మ్‌పండ్‌కు శంకుస్థాపన

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లిః** మండలంలోని కోనసముందర్ గ్రామంఓల వీబీజీ రాంజీ నిధులతో మంజూరైన ఫార్మ్ ఫాండ్ నిర్మాణ పనులకు శనివారం సర్పంచ్ బెజ్జారం రాకేష్ భూమిపూజ చేశారు. ఫార్మ్ ఫాండ్‌ల నిర్మాణంతో వర్షపు నీటిని నిల్వ చేసుకోవటంతో పాటు పంటలకు అవసరమైన నీటి లభ్యత పెరుగుతుందని, రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బలేరావు శంకర్, వార్డు సభ్యులు రాజశేర్, పంచాయతీ కార్యదర్శి శ్రీలత, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## కుట్టు కేంద్రాల పరిశీలన

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లిః** మండల కేంద్రంలోని మహిళ సంఘ భవనంలో మహిళ సంఘ సభ్యుల ద్వారా నిర్వహించబడుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకందించే యూనిఫాంల కుట్టు పనుల పురోగతిని శనివారం ఎంఈఓ ఆంధ్రయ్య పరిశీలించారు. యూనిఫాంలు కుడుతున్న మహిళా సంఘ సభ్యులకు పలు సూచనలు చేశారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి విద్యార్థులకు సకాలంలో యూనిఫాంలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## అక్రమ రేలాలు తొలగించాలి



**ప్రజా పక్షం /ఆసిఫాబాద్ :** ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా రహదారులు, ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా ఏర్పాటు చేసిన రేలాలను వెంటనే తొలగించాలని మున్సిపల్ కమిషనర్ అంజయ్య హెచ్చరించారు. శనివారం ఆసిఫాబాద్ పట్టణంలో అధికారులు ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న రేలాలను సిబ్బంది తొలగించారు. ఫుట్‌పాత్‌లు, ప్రజా స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు. పట్టణంలో పారిశుధ్యం, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నిబంధనలు ఉల్లంఘించి రేలాలు, ఇతర అక్రమ నిర్మాణాలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజల సౌకర్యం, భద్రత దృష్ట్యా ఈ తొలగింపు చర్యలు నిరంతరం కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఫార్మ్‌హౌస్ నిర్మాణంపై చర్యలకు వినతి

**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రి శివారు సర్వే నంబర్ 347/2లోని 3 ఎకరాల 20 గుంటల భూమిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న ఫార్మ్‌హౌస్ నిర్మాణంపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త, టివిజెఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి భూమి హక్కులు, పట్టాదారు స్థితి, అనుమతులను సమగ్రంగా తనిఖీ చేయాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు తేలితే పనులను వెంటనే నిలిపివేయాలని, ఉల్లంఘనులపై చట్టపరమైన చర్యలు చేపట్టి అర్హులైన ప్రజల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ మోడల్ పాఠశాలలో చెట్ల నరికివేతపై అటవీశాఖ చర్యలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ రూరల్ :** రెంజల్ ప్రభుత్వ మోడల్ పాఠశాలలో చెట్ల నరికివేతపై అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. నిజామాబాద్ అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి సంఘటనపై క్షేత్రస్థాయిలో తనిఖీ నిర్వహించి, తెలంగాణ వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ (వాల్టా) చట్టం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అటవీశాఖ అధికారులు రెంజల్ ప్రభుత్వ మోడల్ పాఠశాల ప్రాంగణాన్ని తనిఖీ చేయగా, మొత్తం 17 చెట్లు నరికివేయబడినట్లు గుర్తించారు. నరికివేయబడిన చెట్లకు సంబంధించిన గల్లంతైన అటవీ ఉత్పత్తిని 7.776 ఘనమీటర్లుగా అంటే సుమారు 5.443 మెట్రిక్ టన్నులుగా అంచనా వేశారు. దాని విలువను నిబంధనల ప్రకారం రూ.39173 లుగా నిర్ధారించారు. ఈ వ్యవహారంలో రెంజల్ ఫెరోజ్ హైదర్, ప్రిన్సిపాల్, ప్రభుత్వ మోడల్ పాఠశాల ఇతరులపై సంబంధిత చట్ట నిబంధనల ప్రకారం చర్యలు ప్రారంభించబడ్డాయని తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ చట్టం, 2002 లోని సెక్షన్ 35(3) తెలంగాణ వాల్టా నిబంధనలు, 2004 లోని రూల్ 25 కింద కేసు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రెంజల్ ఫారెస్ట్ సెక్షన్ అధికారి ఖాజా ఖుతుబుద్దీన్, ఎఫ్ఎస్ఓ, రెంజల్ ఆధ్వర్యంలో ఆగస్టు 8న సాయంత్రం 5.30 గంటలకు తనిఖీ, స్వాధీనం ప్రక్రియ నిర్వహించబడిందని తెలిపారు. నరికివేయబడిన చెట్లకు సంబంధించిన వివరాలు, అటవీ ఉత్పత్తి పరిమాణం విలువను నమోదు చేసి సంబంధిత వ్యక్తులపై తదుపరి చర్యల ప్రక్రియ కొనసాగుతోందన్నారు. అనుమతులు లేకుండా చెట్లను నరికివేయటం చట్టవిరుద్ధమన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు సహా ఏ ప్రాంగణంలోనైనా అనధికారికంగా చెట్ల నరికివేతకు అనుమతించబడదని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై నిబంధనల ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడుతాయన్నారు.

**మాక్లూర్ :** నవీపేట్ మండలంలోని లింగాపూర్ గ్రామంలో అనుమతులు లేకుండా చెట్లను నరికివేసిన ఘటనపై అటవీ శాఖఅధికారులు తక్షణమే చర్యలు చేపట్టారు. అటవీశాఖ నిర్వహించిన తనిఖీల్లో భాగంగా లింగాపూర్ గ్రామంలోని 15 చెట్లను నరికివేసినట్లు గుర్తించారు. నిందితుడు దొడ్డల బాలరాజ్ తండ్రి రాందాస్‌గౌడ్ నిందితునిగా గుర్తించారు. అనుమతి లేకుండా చెట్లను నరికివేసినందుకు ఆయనపై చట్టపరమైన చర్యలు చేపట్టారు. సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందకుండా 15 చెట్లను నరికివేసినట్లు గుర్తించారు.ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్ (వాల్టా) చట్టం 2002, 2004 లోని సంబంధిత నిబంధనల కింద కేసు నమోదు చేశారు. ప్రజలు చెట్లను నరికివేయటం లేదా తొలగించడం అవసరమైన సందర్భాల్లో సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా పొందాలని చెట్ల సంరక్షణకు అటవీ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## చదువుతోనే సమాజంలో ఉన్నత గుర్తింపు

**ప్రజాపక్షం/జక్రాన్‌పల్లిః** చదువుతోనే సమాజంలో ఆత్మ గౌరవం, ఉన్నతమైన గుర్తింపు లభిస్తాయని శ్రీ రామ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు టి.శ్రీనివాస చారి పేర్కొన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలంలోని బాలనగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిజామాబాద్ చెందిన శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు టి. శ్రీనివాస చారి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఆర్థికంగా వెనుకబడి ఉండవచ్చు గాని చదువు విషయంలో వెనుకబడరాదన్నారు. చదువుతోనే ఇంటి స్థితిగతులు మారుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, కోశాధికారి రామ్మోహన్, శేఖర్, రాము, బాలనగర్, వార్డు సభ్యులు బోదాసు శ్రీను, పాఠశాల సిబ్బంది ఉమాదేవి, రేవతి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



## బంద్‌కు సంపూర్ణ మద్దతు

### మాజీ ఎంఎల్‌ఎ నడిపెల్లి దివాకర్ రావు



**ప్రజాపక్షం / మంచిర్యాలః** ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం అర్ధ రాత్రి నుంచి ఆటో కార్మికులు చేపట్టనున్న బంద్‌కు ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఆటో ఐక్య కార్యాచరణ సమితి నాయకులు కలిసి మద్దతు కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించి, అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్లు గడుస్తున్నా ఆ ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బిఆర్ఎస్ పక్షాన పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్మికులు కూడా మేనిఫెస్టో హామీలపై ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. హక్కుల కోసం ప్రశ్నించే వారిపై ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తే బిఆర్ఎస్ అండగా నిలుస్తుందని, ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో ఐక్య కార్యాచరణ సమితి నాయకులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతూ పట్టుబడిన ఐదుగురి బైండోవర్

**ప్రజాపక్షం / జన్నారం :** పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జన్నారం ఎస్ఐ ఉదయ్ కిరణ్ హెచ్చరించారు. జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సేవాదాస్‌నగర్ చర్చి సమీపంలో పేకాట ఆడుతూ పట్టుబడిన ఐదుగురిపై పోలీసులు చట్టపరమైన చర్యలు చేపట్టారు. శనివారం వారిని జన్నారం తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేశారు. బైండోవర్ అయిన వారిలో సేవాదాస్‌నగర్‌కు చెందిన జాదవ్ నూర్సింగ్, జాడి ప్రదీప్‌కుమార్, దుర్గం అనిల్, పోన్కల్ గ్రామం గాంధీనగర్‌కు చెందిన మొహమ్మద్ తబ్రేజ్, జన్నారం గాంధీనగర్‌కు చెందిన బోదసు నర్సింహ ఉన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ జూదం వల్ల వ్యక్తిగతంగా, కుటుంబపరంగా ఆర్థిక నష్టాలు వాటిల్లుతాయన్నారు. ప్రజలు ఇలాంటి వ్యసనాలకు దూరంగా ఉండి శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు. చట్టవ్యతిరేక పనులకు పాల్పడే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## విద్యార్థులకు యూనిఫాం, షూల పంపిణీ

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండలంలోని లక్కంపూర్ ప్రభుత్వ పాఠశాలలో గిరిజన విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన యూనిఫాం, షూల కిట్లను శనివారం పంపిణీ చేశారు. సర్పంచ్ సేద్మకి సుజాత గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు ఈ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలని సూచించారు. కిట్లు అందుకోవడంతో విద్యార్థులు తీవ్ర ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ప్రకాష్, ఉపాధ్యాయులు హేమజీ, అంగన్వాడీ టీచర్ గోదావరి తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ జడ్పీ హై స్కూల్‌లో తెలంగాణ ఓపెన్ స్కూల్ ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు హెచ్‌ఎం పద్మ తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో ఈ కోర్సులకు సంబంధించిన పోస్టర్‌ను నేరడిగొండ సర్పంచ్ ఏలేటి నీలిమి రవీందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోతి గులాబ్‌సింగ్, సామాజిక కార్యకర్త సాబ్లే సంతోష్ సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పెన్షన్ దరఖాస్తులకు 31 చివరి గడువు

### ఎంపిడిఓ గంగాసాగర్ రెడ్డి

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండలంలోని ఆసరా పెన్షన్ల లబ్ధిదారులు ఈ నెల 31లోగా దరఖాస్తులు సమర్పించాలని ఎంపిడిఓ గంగాసాగర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాబోయే వారం రోజుల్లో సెలవులను దృష్టిలో ఉంచుకుని, గ్రామ పంచాయతీ బాధ్యులు ప్రతి లబ్ధిదారుడికి ఈ పథకాలు అందేలా చూడాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం మండల కార్యాలయంలో నిర్వహిస్తున్న 'ప్రజా పాలన' ద్వారా సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతారని, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రత్యామ్నాయ భూమి పొంది విక్రయం

### కేసు నమోదు, అరెస్ట్

**ప్రజాపక్షం/మావల:** దస్నాపూర్‌లో భూమి మోసానికి పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు మావల ఎస్‌హెచ్‌ఓ బి.డి ప్రేమ్‌కుమార్ తెలిపారు. 1987లో ఫిర్యాదుదారుడికి విక్రయించిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో, యజమాని ఆరే లసుంబాయి ప్రత్యామ్నాయంగా 10 ఎకరాలు పొందింది. అయితే ఆ భూమిని కూడా ప్లాట్లుగా మార్చి ఇతరులకు విక్రయించి ఫిర్యాదుదారునికి రూ.30 లక్షల నష్టం కలిగించారు. ఈ కేసులో రిటైర్డ్ టీచర్ దరట్ల జీవన్‌ను అరెస్ట్ చేయగా, లసుంబాయి పరారీలో ఉంది.

## ఘనంగా సుధాకర్‌రెడ్డి వర్ధంతి

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** సుధాకర్‌రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఎఐఎస్ఎఫ్ కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తామని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సుబోధ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో సుధాకర్‌రెడ్డి ప్రథమ వర్ధంతిని ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. సుధాకర్‌రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఎఐఎస్ఎఫ్ కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తామన్నారు. సుధాకర్‌రెడ్డి సేవలు, పోరాట స్ఫూర్తి విద్యార్థి లోకానికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కిషోర్, నీరజ్, గణేష్, భాను కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులు పోటీతత్వం సేవాభావ అలవర్చుకోవాలి

**ప్రజాపక్షం/మాక్లూర్ :** ప్రస్తుత పోటీయుగంలో విద్యార్థులు పోటీతత్వంతో ముందుకు సాగాలని లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూరు అధ్యక్షులు రాఘవేంద్ర బాబు సూచించారు. విద్యార్థులు సేవాభావం ముందుకు సాగాలని లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూరు ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ధర్మోరా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు అందజేసి రాఘవేంద్రబాబు మాట్లాడారు. విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఉద్బోధించారు. పాఠ్యంశాలను పట్టుదలతో చదివి రాణించాలన్నారు. పేద విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఇదే సందర్భంగా పాఠశాలకు గొల్ల రాజు ప్రొజెక్టర్‌ను అందజేశారు. శంకర్, వీడీసీ సభ్యులు నారాయణ, భూమేష్, సభ్యులు పాల్గొన్నారు.

# ధరల మంట.. సామాన్యుడికి గుదిబండ

### కిలో చక్కెర రూ.70 వంటింటి ఆదాయం పెరగక.. ఖర్చులు తగ్గక పేదల విలవిల

**ప్రజాపక్షం / రెబ్బెన:** నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకూ ఆకాశాన్నంటుతుండటంతో సామాన్య, పేద, మధ్యతరగతి కుటుంబాల జీవనం తీవ్ర భారంగా మారుతోంది. ఇప్పటికే వంట నూనెలు, పప్పులు, కూరగాయల ధరలు విపరీతంగా పెరిగి అల్లాడుతున్న ప్రజలపై చక్కెర ధరల పెరుగుదల మరింత పిడుగుపాటులా మారింది.




### భారీగా పెరిగిన చక్కెర ధర.. తలకిందులవుతున్న కుటుంబ బడ్జెట్

గతంలో కిలో చక్కెర రూ.40 వరకు లభించగా, ప్రస్తుతం ప్రాంతాన్ని బట్టి మార్కెట్‌లో రూ.68 నుంచి రూ.70 వరకు విక్రయిస్తున్నారు. నెలవారీ సరుకులు కొనుగోలు చేసే కుటుంబాలకు ఈ పెరుగుదల అదనపు భారంగా పరిణమించింది. ఉదయం తాగే టీ నుంచి మొదలుకొని రోజువారీ వంటింటి అవసరాల వరకు చక్కెర వినియోగం తప్పనిసరి కావడంతో ప్రతి నెలా బడ్జెట్ భారీగా పెరుగుతోంది. ఆదాయం పెరగకపోయినా వంటింటి ఖర్చులు మాత్రం రెట్టింపవుతుండటంతో మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కూరగాయలు, నూనెలు, పప్పుల ధరలు ఇప్పటికే సాధారణ ప్రజల స్థాయికి మించిపోయాయి. ముఖ్యంగా రోజువారీ కూలీలు, చిరు వ్యాపారులు, స్వల్ప వేతనాలు తీసుకునే ప్రైవేటు ఉద్యోగులు పరిమిత ఆదాయంతో జీవనం సాగించలేక సతమతమవుతున్నారు. మార్కెట్‌లో నిత్యావసర సరుకుల కృత్రిమ కొరత, ఇష్టారాజ్యంగా పెంచుతున్న అక్రమ ధరలపై సంబంధిత శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వ్యాపారులు ఇష్టారీతిన ధరలు పెంచకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, ధరలను అదుపులో ఉంచి పేదలను ఆదుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తోటి వారిని గౌరవిస్తూ సంతోషంగా జీవించాలి

### హైకోర్టు న్యాయమూర్తి నగేష్ భీమపాక

**ప్రజాపక్షం / మందమర్రిః** సమాజంలో తోటి వారిని గౌరవించుకుంటూ అందరూ సంతోషంగా జీవించాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి నగేష్ భీమపాక పేర్కొన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టు భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కలహాలు, కేసుల నమోదుకు మనుషుల్లోని అహంకారమే ప్రధాన కారణమని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్షణం పాటు ప్రశాంతంగా ఆలోచిస్తే ఎలాంటి వివాదాలకు తావుండదన్నారు. ప్రజల్లో శాంతి లేకపోవడమే శాంతిభద్రతల సమస్యలకు కారణమవుతోందని, ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. కోర్టుల్లో కేసుల వాయిదాల సమయాన్ని తగ్గించి, త్వరితగతిన న్యాయం అందించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. చిన్న చిన్న విషయాలను పట్టించుకోకుండా ప్రజలు స్నేహభావంతో జీవించాలన్నారు. చీకటి భూగర్భంలో చెమటోడ్చి కష్టపడుతూ దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి కార్మికుల శ్రమ ఎంతో గొప్పదని కొనియాడారు.కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలోని మందమర్రి, బెల్లంపల్లి





ప్రాంతాల్లో కోర్టు భవనాలు అందుబాటులోకి రావడం వల్ల కేసుల పరిష్కారం మరింత వేగవంతం అవుతుందన్నారు. జిల్లా యంత్రాంగం తరపున న్యాయస్థానాలకు పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రారంభోత్సవానికి ముందు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు ఎ.వీరయ్య, శారదా దేవి, రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి, కోర్టు ఇంచార్జ్ జడ్జి కె.నిరోష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

# ముంపు పరిహారం పక్కదారి.. అనర్హులకు కోట్లాది రూపాయలు!

### కలెక్టర్‌కు బాధితుల ఫిర్యాదు

**ప్రజాపక్షం / చెన్నూరుః** కాళేశ్వరం ప్రాజెక్టు ముంపు భూముల నష్టపరిహారం పంపిణీలో అధికారులు భారీ చేతివాటం ప్రదర్శించి, అర్హులకు శఠగోపం పెట్టి అనర్హులకు కోట్లాది రూపాయలు కట్టబెట్టారని లక్ష్మీ పూర్ గ్రామ బాధితులు ఆరోపించారు. శనివారం జిల్లా కలెక్టర్‌ను కలిసి నష్టపరిహారం దారిమళ్లింపుపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కోటపల్లి మండలం దేవులవాడ గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో లక్ష్మీ పూర్ గ్రామానికి చెందిన బెస్త సామాజిక వర్గానికి చెందిన సుమారు 370 ఎకరాల భూములు కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ముంపునకు గురవుతున్నట్లు గత ప్రభుత్వ హయాంలో అధికారులు గుర్తించి పరిహారం ప్రకటించారు. ఇటీవల ప్రభుత్వం నుంచి పరిహారం నిధులు విడుదల కాగా, అధికారులు అర్హులను పక్కనబెట్టి పలువురు అనర్హులకు చెల్లింపులు చేశారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముంపు భూముల పరిహారానికి సంబంధించిన పూర్తి వివరాలను బాధితులకు వెల్లడించకుండా అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిధుల దారిమళ్లింపులో కీలక రెవెన్యూ అధికారులతో పాటు స్థానిక గ్రామ సర్పంచ్, ఓ రిటైర్డ్ ఉపాధ్యాయుడు, చెన్నూరుకు చెందిన మరికొందరు వ్యక్తులు కుమ్మక్కై చక్రం తిప్పినట్లు బాధితులు స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగేలా ముంపు భూముల నష్టపరిహారాల పంపిణీపై వెంటనే సమగ్ర పునర్విచారణ జరిపించి, అసలైన బాధితులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులను కోరారు.



# దోమల బెడద, వీధి దీపాల సమస్యలు పరిష్కరించాలి

### మున్సిపల్ కమిషనర్‌కు బిఆర్ఎస్ కౌన్సిలర్ల వినతి



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలోని పలు వార్డుల్లో పెరుగుతున్న దోమల బెడదను నివారించడంతో పాటు పని చేయని వీధి దీపాల సమస్యను తక్షణమే పరిష్కరించాలని బిఆర్ఎస్ కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కమిషనర్ బి. తిరుపతికి వినతిపత్రం అందజేశారు. పట్టణంలో దోమల బెడద తీవ్రమవుతుండటంతో డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, అధికారులు ముందస్తుగా క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయించాలని కోరారు. యాంటీ లార్వా మందులు పిచికారీ చేయడంతో పాటు మురుగు కాలువలను శుభ్రం చేసి, నిల్వ ఉన్న నీటిని తొలగించాలని సూచించారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో వెలగని వీధి దీపాలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోట్ల కొత్త ఎల్ఈడీ లైట్లు, స్తంభాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. చీకటి ప్రాంతాలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే నిర్వహించి, ప్రజల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్లు వనవల రాము, సాయి, వలి, వసీం పాల్గొన్నారు.

# పనిముట్ల కొరత తీర్చండి

**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** విధుల నిర్వహణకు అవసరమైన పనిముట్లు, మ్యాన్‌రైడింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఆర్‌పి 3 గని వద్ద కార్మికులు శనివారం ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. 5 నెలలుగా బిట్లు, బూట్లు, కీల్స్ వంటి సామగ్రి సరఫరా చేయడంలో యాజమాన్యం విఫలమైందని మండిపడ్డారు. మ్యాన్‌రైడింగ్ సక్రమంగా పనిచేయకపోవడంతో అండర్‌గ్రౌండ్ విధులకు ఆలస్యమవుతోందని, అయినా ఉత్పత్తి కోసం అధికారులు ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను తక్షణమే పరిష్కరించకుంటే సహాయ నిరాకరణతో పాటు ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కె సమ్మయ్య, పిట్ కార్యదర్శి మురళి చౌదరి, సహాయ కార్యదర్శులు అంబాల రవి, కారుకూరి నగేష్, షిఫ్ట్ ఇన్‌చార్జీలు ఆడెపు సురేష్, రాచర్ల రవీందర్, మైన్స్, సేఫ్టీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పదోన్నతిపై నిజామాబాద్‌కు సిర్పూర్ జడ్జి బదిలీ

**ప్రజాపక్షం / సిర్పూర్ టిః** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ అజయ్ ఉల్లం పదోన్నతిపై నిజామాబాద్‌కు సీనియర్ సివిల్ జడ్జిగా బదిలీ అయ్యారు. రాష్ట్ర హైకోర్టు న్యాయాధికారుల బదిలీలు, పదోన్నతులకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. సిర్పూర్‌లో విధులు నిర్వహించిన కాలంలో ఆయన న్యాయపరమైన వ్యవహారాలను సమర్థంగా నిర్వహిస్తూ ప్రజలకు విశేష సేవలందించారు. పదోన్నతి పొందిన సందర్భంగా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# డిజిటల్ వ్యవసాయంతో రైతులకు లాభదాయకం

### చెన్నూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రసాద్



**ప్రజాపక్షం / మందమర్రి :** వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా సాగు ఖర్చులు తగ్గి, పంటల దిగుబడితో పాటు ఆదాయం పెరుగుతుందని చెన్నూర్ సహాయ వ్యవసాయ సంచాలకులు బానోత్ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం మందమర్రి మండలం సండ్రోన్‌పల్లి రైతువేదికలో వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో డిజిటల్ వ్యవసాయంపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ యాప్‌లు, ఇంటర్నెట్, ఉపగ్రహ చిత్రాల ఆధారంగా వ్యవసాయాన్ని మరింత సులభతరం, లాభదాయకంగా మార్చుకోవచ్చని తెలిపారు. రైతు రిజిస్ట్రీ, డిజిటల్ పంట నమోదు, ఎరువుల ఆన్‌లైన్ బుకింగ్, వాతావరణ హెచ్చరికలు, మార్కెట్ డిమాండ్‌కు సంబంధించిన వివరాలు రైతులకు ఎంతో మేలు చేస్తాయన్నారు. చీడపీడల నివారణ, ఎరువుల వినియోగంపై రైతులు ఫోన్ ద్వారానే నిపుణుల సలహాలు పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి.కిరణ్మయి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం.రాజశేఖర్, ఎస్.కనకరాజు, సర్పంచులు, కృషి సఖిలు, రైతులు పాల్గొన్నారు.

# టాస్ ప్రవేశాల పోస్టర్ల ఆవిష్కరణ



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ద్వారా ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాల కల్పనకు రూపొందించిన వాల్ పోస్టర్లను శనివారం కాగజ్ నగర్ అన్వర్ ఉర్దూ హైస్కూల్‌లో ఆవిష్కరించారు. ఎంఇఒ వాసాల ప్రభాకర్, హెచ్‌ఎం ఆరిఫ్ ఉద్దీన్‌తో కలిసి వీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ చదువును మధ్యలో ఆపేసిన వారికి, సాధారణ పాఠశాల విద్యకు దూరమైన వారికి ఓపెన్ స్కూల్ విధానం ఒక గొప్ప అవకాశమని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులు టాస్ ద్వారా ప్రవేశాలు పొంది తమ విద్యను కొనసాగించవచ్చని సూచించారు. ప్రవేశాల అర్హతలు, దరఖాస్తు విధానం తదితర వివరాలను విద్యార్థులు తెలుసుకునేలా విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్య వైపు అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏ1 కోఆర్డినేటర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నాల బస్తీకి విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలి

**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోని కన్నాల బస్తీలో నెల రోజులుగా నెలకొన్న విద్యుత్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ 1వ, 14వ వార్డుల ప్రజలు, వార్డు సభ్యులు శనివారం మందమర్రి సింగరేణి జిఎం కార్యాలయాన్ని ఆశ్రయించారు. ఈ మేరకు జిఎంను స్వయంగా కలిసి సమస్య తీవ్రతను వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. నెల రోజులుగా విద్యుత్ సరఫరా లేక బస్తీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై జిఎం సానుకూలంగా స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు.



## విద్యార్థుల సమస్యలపై బిఆర్ఎస్ రాజకీయం సరికాదు

### క్యాతనపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్



**ప్రజాపక్షం / రామకృష్ణాపూర్ :** పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనలను అడ్డం పెట్టుకుని బిఆర్ఎస్ నాయకులు రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని క్యాతనపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ ఆరోపించారు. శనివారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను విద్యార్థులకు అందించేందుకే ప్రభుత్వం విద్యా సంస్కరణలు చేపడుతోందని స్పష్టం చేశారు. మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్వయంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకోవడం అభినందనీయమన్నారు. డిప్లొమా విద్యార్థులకు లెటరల్ ఎంట్రీ ద్వారా బిటెక్ రెండో సంవత్సరంలో ప్రవేశించే అవకాశం యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. మంత్రి వ్యాఖ్యలను వక్రీకరిస్తూ కెటిఆర్, బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం తగదని హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంస్కృతికి ప్రతీక శిశు మందిరాల విద్యా విధానం

### మంచిర్యాల మేయర్ ధరణి

**ప్రజాపక్షం / మంచిర్యాల టౌన్ :** భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ విద్యార్థులను తీర్చిదిద్దే సరస్వతి శిశు మందిరాల విద్యా విధానం వారి ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని మంచిర్యాల మున్సిపల్ మేయర్ ధరణి మధుకర్, మాజీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పేర్కొన్నారు. శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆధ్వర్యంలో స్థానిక సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శనివారం విభాగ్ స్థాయి గణిత విజ్ఞాన సంస్కృతి మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మేయర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో గణితంపై ఉన్న భయాన్ని పోగొట్టి, ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి మేళాలు ఎంతో దోహదపడతాయన్నారు. గణితం నిత్యజీవితంలో అత్యంత కీలకమైన శాస్త్రమని, సాధనతో ఉన్నత ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. విభాగ్ పరిధిలోని తొమ్మిది పాఠశాలల నుంచి 2,008 మంది విద్యార్థులు పాల్గొని ప్రదర్శించిన గణిత, విజ్ఞాన నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డిఇఒ సత్తయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజగోపాల్ రావు, ఎంఇఒ మాళవిక దేవి, కార్పొరేటర్లు షేర్ లక్ష్మీ పవన్, చిలువేరు జ్యోతి, సుధమల్ల హరికృష్ణ, విభాగ్ అధ్యక్షులు డాక్టర్ విష్ణువర్ధన్ రావు, కార్యదర్శి దహగాం గోవిందరావు, ఉపాధ్యక్షులు సదాశివ్, సహకార్యదర్శి గుండం అశోక్, పాఠశాల అధ్యక్షులు చందూరి మహేందర్, కార్యదర్శి గుండా సుధాకర్, కోశాధికారి కొమ్మెర విశ్వేశ్వర శర్మ, ప్రధానోపాధ్యాయురాలు రజిని పాల్గొన్నారు.

## ఉపాధి నిధుల గోల్‌మాల్.. రికవరీకి ఆదేశం

### డిఆర్‌డిఒ దత్తారాం



**ప్రజాపక్షం / పెంచికలపేట్ :** ఉపాధి హామీ పథకం పనుల్లో నిధుల గోల్‌మాల్‌కు పాల్పడితే ఉపేక్షించేది లేదని, అక్రమార్కుల నుంచి ప్రజాధనాన్ని పూర్తిగా రికవరీ చేస్తామని ఆసిఫాబాద్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ఐదో విడత సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) ప్రజావేదిక సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో జరిగిన పనుల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచికలపేట్, ఎల్లూర్, కమ్మర్‌గాం, కొండేపల్లి, మొరళిగూడ, అగర్‌గూడ తదితర పంచాయతీల్లో నర్సరీల నిర్వహణ అధ్వానంగా ఉండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మొక్కల సంరక్షణ పట్టించుకోని సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేసి, నిధుల రికవరీ చేపట్టాలని ఆదేశించారు. పని ప్రదేశాల్లో నేమ్‌బోర్డులు లేకపోవడం, జాబ్‌కార్డుల్లో వివరాలు సరిగా నమోదు చేయకుండా చెల్లింపులు జరపడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కమ్మర్‌గాంలో రైతులకు మొక్కలు పంపిణీ చేయకుండానే శాంతాబాయి పేరుతో అక్రమంగా నమోదైన రూ.3,352 వెంటనే రికవరీ చేయాలన్నారు. కొండేపల్లి, అగర్‌గూడ గ్రామాల్లో మస్టర్ల నిర్వహణ లోపాలపై, ఫారం పాండ్ ఎంబి రికార్డులపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీనివాస్, ఎస్‌టిఒ సాయి జ్ఞానేందర్, విజిలెన్స్ అధికారి ఆంజనేయులు, ఎస్ఆపి రాజశేఖర్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## 9వ తరగతి నుంచే 10వ తరగతి పరీక్షలకు సన్నద్ధం కావాలి

### అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్

**ప్రజాపక్షం / తిర్యాణి/ ఆసిఫాబాద్ రూరల్ :** ప్రభుత్వ పాఠశాలల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఇప్పటి నుంచే 10వ తరగతి వార్షిక పరీక్షలకు పటిష్టంగా సన్నద్ధం కావాలని జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ పిలుపునిచ్చారు. శనివారం కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు 9వ తరగతి నుంచే విద్యా పునాదిని బలోపేతం చేసుకోవాలని సూచించారు. నిత్యం పాఠశాలకు హాజరవుతూ ఇంటి వద్ద క్రమం తప్పకుండా పాఠ్యాంశాలు సాధన చేయాలన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాలు పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం చేపట్టిన విద్యా ప్లస్ కార్యక్రమం ద్వారా వారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లల విద్యా ప్రగతిని గమనిస్తూ ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకోవాలని, ఒత్తిడి లేకుండా వారి ఆసక్తులకు అనుగుణంగా ప్రోత్సహించాలని కోరారు. మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నోటీసులు అందుకున్న ఓటర్లు విచారణకు హాజరుకావాలి

**ప్రజాపక్షం / సిర్పూర్ టిః** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లు తప్పనిసరిగా విచారణకు హాజరుకావాలని సిర్పూర్ తహశీల్దార్, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ మహమ్మద్ రహీముద్దీన్ స్పష్టం చేశారు. మండలంలో పోలింగ్ కేంద్రాల వారీగా మొత్తం 582 నో మ్యాపింగ్ నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. బూత్ లెవల్ అధికారులు ఈ నోటీసులను ఓటర్ల ఇళ్లకు అందజేస్తారని పేర్కొన్నారు. నోటీసులో పేర్కొన్న తేదీన తహశీల్దార్ కార్యాలయం లేదా గ్రామ పంచాయతీలో నిర్వహించే విచారణకు హాజరుకాని వారిని నివాసం లేనివారిగా పరిగణించి ఓటరు జాబితా నుంచి తొలగించే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఓటర్ల పేర్లలో వ్యత్యాసాలు, చిన్నపాటి తప్పులు ఉన్నవారికి సంబంధించి మండలంలో 2,696 నోటీసులు వచ్చినట్లు తహశీల్దార్ వెల్లడించారు. వీరు




ప్రభుత్వం సూచించిన 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒక ధ్రువీకరణ పత్రంతో నిర్ణీత సమయంలో విచారణకు హాజరుకావాలని సూచించారు. అర్హులైన యువత ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని, నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ తమ వివరాలు సరిచూసుకుని ఓటు హక్కును కాపాడుకోవాలని కోరారు.

## ప్రజారోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యం

**ప్రజాపక్షం / రెబ్బెనః** ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ దుర్గం సంధ్య స్పష్టం చేశారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం మదవాయిగూడ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం ప్రజారోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులకు మెరుగైన వైద్య సేవలు చేరువ చేయాలనే ఉద్దేశంతోనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్య రక్షణకు గ్రామపంచాయతీ తరఫున అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శిబిరంలో వైద్యులు గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు, వైద్య సలహాలు ఉచితంగా అందజేశారు. రోగ లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తించి తగిన చికిత్స తీసుకోవాలని వైద్య సిబ్బంది సూచించారు. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, అనారోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే వైద్యులను సంప్రదించాలని అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్, వైద్య సిబ్బంది ఋషిత, యువ నాయకుడు చల్లూరి నాగేష్, ఏఎన్ఎం తులసి, ఆశా కార్యకర్తలు నిర్మల, శకుంతల, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం / సిర్పూర్ (టి) :** దివ్యాంగులు తమ హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ కోట ప్రసాద్ సూచించారు. ఆదర్శ మండల సమైక్య ఆధ్వర్యంలో శనివారం స్థానిక రైతు వేదికలో దివ్యాంగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం యాదగిరి మాట్లాడుతూ చేయూత పెన్షన్, దివ్యాంగుల సంఘాల ఏర్పాటు, వివిధ సంక్షేమ పథకాలపై వివరించారు. సదరం సర్టిఫికెట్లు లేని వారి కోసం మండల స్థాయిలో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయాలని దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు ఇప్ప రవిశంకర్ కోరారు. దీనిపై ఎంపిడిఒ స్పందిస్తూ చేయూత పెన్షన్, ఇందిరమ్మ ఇళ్లకు అర్హత ఉన్నవారు ఈ నెల 31వ తేదీలోగా గ్రామ పంచాయతీల్లో దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం మహేష్, దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు ఇప్ప రవిశంకర్, మండల సమైక్య అధ్యక్షురాలు రాజేశ్వరి, మండల సిసిలు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలి

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి



**ప్రజాపక్షం / నస్పూర్ :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 22ఏ నిషేధిత భూముల జాబితాలో జరిగిన అక్రమాలు, తప్పిదాలపై సమగ్ర విచారణ జరిపించాలని, ఇందుకు బాధ్యత వహిస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయానికి మెమోరాండం సమర్పించేందుకు వెళ్లిన నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన నాయకులు పోలీసుల తీరును నిరసిస్తూ కలెక్టరేట్ ప్రధాన గేటుకు వినతిపత్రాన్ని కట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన వారిని అడ్డుకోవడం సమంజసం కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ జీవోల పేరిట పేద, మధ్యతరగతి ప్రజల భూములను లాక్కోవాలని చూస్తోందని విమర్శించారు. జీవో 22లో లోపాలు ఉన్నాయని స్వయంగా మంత్రులే ఒప్పుకున్నారని, దీనిపై వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, ఎనగందుల కృష్ణమూర్తి, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, పట్టి వెంకట కృష్ణ, రమణ రావు, కమలాకర్ రావు, ఆకుల అశోక వర్ధన్, ఆడే ప్రేమ్ సింగ్, పచ్చ సప్న రాణి, బొడ్డు రఘునందన్, అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, కస్తూరి నాగరాజు, ప్రవీణ్, నల్ల రవి, మద్ది సుమన్, రాకేష్ రెన్వ, సల్ల సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో మానవత్వాన్ని చాటిన యువత

### ఆసుపత్రి సూపరింటెండెంట్ జోగేందర్

**ప్రజాపక్షం / సిర్పూర్ టిః** రక్తదానం చేయడం ద్వారా సమాజంలో ప్రతి ఒక్కరూ మానవత్వాన్ని చాటుకోవచ్చని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ జోగేందర్ పేర్కొన్నారు. మిలాద్ ఉన్ నబీ ఉత్సవాన్ని పురస్కరించుకుని కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో స్థానిక యూత్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. కులమతాలకు అతీతంగా హిందూ ముస్లిం యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సోదర భావాన్ని చాటారు. శిబిరంలో సుమారు 50 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయగా, జన్నైధార బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు, రక్తదానం చేసిన యువకులకు సిర్పూర్ టి యూత్ సభ్యులు పండ్లు, జ్యూస్ పంపిణీ చేశారు. ఆసుపత్రి వైద్య సిబ్బంది, సిర్పూర్ టి యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## చేయూత పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ ప్రతిమర్ సింగ్

**ప్రజాపక్షం/మనోహరాబాద్ :** నూతన చేయూత పింఛన్ల కోసం అర్హత కలిగిన వారు ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. మండల, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుల సమర్పణ, పరిశీలనకు సంబంధించి కలెక్టరేట్‌లో ప్రత్యేక సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వివరాల కోసం 8008556112 నంబర్‌ను సంప్రదించవచ్చన్నారు. దివ్యాంగుల యూడీఐడీ కార్డుల కోసం ఈ నెల 26న మెదక్ జడ్పీహెచ్‌సీలో ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన దివ్యాంగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## కుంజర యాత్ర ఉచిత వైద్య శిబిరం

**ప్రజాపక్షం /లక్ష్మ ణచందా :** డాక్టర్ విమలాకర్ రెడ్డి టీం అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం లక్ష్మ ణ చందా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 50 వ కుంజర యాత్ర ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ విమలాకర్ రెడ్డి తెలిపారు.ఉచిత జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ క్లినిక్ ఆధ్వర్యంలో వివిధ రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉదయం 8:30 నుంచి 11 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఈ వైద్య శిబిరానికి వచ్చేవారు ఎటువంటి ఆహారం తీసుకోకుండా పరిగడుపున రావాలని తెలిపారు.ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

### పస్పూల సర్పంచ్‌కు తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/పెంబి :** మండలంలోని పుల్గం పాంద్రి–తాటిగూడ గ్రామాల మార్గమధ్యంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటన శనివారం చోటుచేసుకుంది,పస్పూల గ్రామానికి చెందిన సర్పంచ్ స హాదేవ్ సిరిచేల్మా వెళ్తుండగ అక్కడ నుండి ఎదురుగా వచ్చిన ధ్విచక్ర వాహనం డీ కొట్టడంతో పస్పూల గ్రామ సర్పంచ్‌కు తీవ్ర గాయాలయ్యాయి.ప్రమాదంలో గాయపడిన సర్పంచ్‌ను వెంటనే ప్రభుత్వ పెంబి ఆసుపత్రికి తరలించారు. గాయాలు తీవ్రంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వైద్యుల సూచన మేరకు నిర్మల్‌కు తరలించారు.ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఉపాధ్యాయురాలికి అశ్రునివాళి

**ప్రజాపక్షం/బోథ్:** ఇటీవల విద్యార్థుల చేతిలో అకాల మరణానికి గురైన ఉపాధ్యాయురాలు రూపా రెడ్డికి వాగ్దేవి విద్యాసంస్థల కరస్పాండెంట్, ప్రిన్సిపల్, అధ్యాపక బృందం శనివారం ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ రాజశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులను తల్లి దండ్రులు క్రమశిక్షణతో, సంస్కారంతో పెంచాలని సూచించారు. ఉపాధ్యాయురాలు రూపా రెడ్డి అకాల మరణం అత్యంత విషాదకరమని,ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా భవిష్యత్తులో కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల్లో క్రమశిక్షణ,మానవతా విలువలు, గురువుల పట్లగౌరవభావంపెంపొందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆర్.శ్రీనివాస్తో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## 12 వార్డు సభ్యుడు ప్రజా సేవకు నిదర్శనం

**ప్రజాపక్షం/నర్సాపూర్ జీ:** గ్రామపంచాయతీ అనుమతితో జీపీ వర్కర్లకు దగ్గరుండి పనులు చేపిస్తున్న 12వ వార్డు సభ్యుడు లింగాల భోజన్న ప్రజల సమస్యల పరిష్కారంలో భాగస్వామిగా నిలుస్తూ,తన 12 వ వార్డు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. పదవి కోసం కాదు.. ప్రజల కోసం పనిచేయడమే లక్ష్యం అంటూ ముందుకు సాగుతున్న ఆయన సేవాభావం అభినందనీయం అంటూ నర్సాపూర్ జి మండలం గొల్లమాడ గ్రామ వార్డు ప్రజలు ఆయన్ను ప్రశంసిస్తున్నారు.

## బాధితలను పరామర్శించిన జాన్సన్ నాయక్

**ప్రజాపక్షం/పెంబి :** మండలంలోని తాటిగూడ గ్రామానికి చెందిన గుగ్లావత్ అనిల్ శుక్రవారం రాత్రి ఇచోడా మండలం లో నివాంకిడి సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై మరణించడంతో శనివారం ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ తాటిగూడ గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని అనిల్ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ గంగారెడ్డి,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గడువులోగా సెన్సస్ హ్యాండ్ బుక్ వివరాలు సమర్పించాలి

### అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** జిల్లాలో ప్రచురించబోయే సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పనకు సంబంధించి అన్ని శాఖల అధికారులు తమ తమ శాఖల వారీ పూర్తి వివరాలను నిర్దేశిత గడువులోగా సమర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సెన్సస్ హ్యాండ్ బుక్ తయారీ, సమాచార సేకరణ ప్రక్రియపై వారు ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణాళికా శాఖ అందించిన ప్రామాణిక నమూనా (ఫార్మాట్) ప్రకారమే క్షేత్రస్థాయికి వెళ్లి అవసరమైన పూర్తి సమాచారాన్ని సేకరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రచురించే ఈ హ్యాండ్ బుక్ భవిష్యత్తులో జిల్లాకు అత్యంత ప్రామాణికమైన అధికారిక రికార్డుగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. కాబట్టి శాఖల వారీగా అందజేసే గణాంకాలు, వివరాలలో ఎలాంటి పొరపాట్లు,తప్పులు లేకుండా పూర్తి కచ్చితత్వంతో కూడిన డేటాను రూపొందించాలని స్పష్టం చేశారు. వివిధ శాఖలు ఇచ్చే సమాచారంలో ఎలాంటి వ్యత్యాసాలు ఉండకూడదని, అలాగే సమాచారం మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా ఉండేందుకు సంబంధిత శాఖల అధికారులు ఒకరికొకరు పరస్పర సమన్వయం వహిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.అధికారులు సమర్పించే ఈ సమగ్ర నివేదికలు జిల్లా భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోని అర్హులైన లబ్ధిదారులకు సరిగ్గా చేర్చడానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రజాపాలన, సంక్షేమం, జిల్లా ప్రగతి సాధనకు ఈ నివేదికలు ప్రాతిపదికగా మారుతాయని చెప్పారు. కాబట్టి సమాచార సేకరణ మరియు రికార్డుల నమోదు ప్రక్రియను ఏమాత్రం ఆలస్యం చేయకుండా మరింత వేగవంతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.సమీక్షా సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ రాకేష్, జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ)రాథోడ్ రమేష్,జిల్లా ప్రణాళికాధికారి (సిపివో) గంగారెడ్డి,జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) భోజన్నలతో పాటు వివిధ శాఖలకు చెందిన ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి మహాధర్నా

### టిఎస్యూటిఎఫ్ పిలుపు



**ప్రజాపక్షం/ఖానాపూర్ :** ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ టిఎస్యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంట అశోక్ పిలుపునిచ్చారు.శనివారం ఖానాపూర్ మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల, గిరిజన బాలికల ఉన్నత పాఠశాల,మస్కాపూర్ ఉన్నత పాఠశాల,మైనారిటీ కాలేజీ మరియు ఇతర పాఠశాలలను సందర్శించిన ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడారు. అనంతరం మహాధర్నాకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖలో పండిట్, పీఈటీ పోస్టులను అప్‌గ్రేడ్ చేస్తూ ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని,అప్‌గ్రేడ్ అయిన అన్ని గిరిజన సంక్షేమ, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు అవసరమైన పోస్టులను తక్షణమే మంజూరు చేయాలని,ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం 2013 సున్నవారిగూడెం డిక్లరేషన్ ప్రకారం మిగిలిన హాస్టళ్లను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేసి, మంజూరు చేసిన 1506 పోస్టులకు ఆర్థిక శాఖ అనుమతి ఇవ్వాలని,ట్రైబల్ ఎంఈవో, ట్రైబల్ డిప్యూటీ డీఈవో, పీవోఎండీ,ఎస్వోఎండీ తదితర పర్యవేక్షణ పోస్టులను భర్తీ చేయాలని,గిరిజన ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు స్కూల్ గ్రాంట్లు మంజూరు చేయడంతో పాటు కంప్యూటర్ ఫ్యాకల్టీ,ఏఆన్ఎం స్కావెంజర్ పోస్టులను నియమించాలని,పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేసి, పీఆర్సీ, సీపీఎస్ రద్దు అంశాలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టిఎస్యూటిఎఫ్ ఉపాధ్యక్షులు ఆకుల రాజేశ్వర్, కార్యదర్శులు పరాంకుశం మురళీధర్,షేక్ ఫైజల్ అహ్మద్, అంజయ్య,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ అంతరిక్ష దినోత్సవం



**ప్రజాపక్షం/భైంసా :** భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అంతరిక్ష విజ్ఞానం,భారత అంతరిక్ష పరిశోధనా రంగంలో సాధించిన విజయాలు, భవిష్యత్తులో అంతరిక్ష పరిశోధనకు ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో ఫిజిక్స్ లెక్చరర్ కోసారి శ్రావణ్య జాతీయ అంతరిక్ష దినోత్సవం ప్రాముఖ్యత, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ సాధించిన విజయాలు తదితర అంశాలపై పిపిటి ప్రజెంటేషన్ ఇచ్చారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సైన్సెస్ హెడ్ వైస్ ప్రిన్సిపాల్ డా. రఘునాథ్ ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు. అంతరిక్ష పరిశోధనలో భారత దేశం సాధిస్తున్న ప్రగతిని వివరించి,విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఐక్యుఎసి కోఆర్డినేటర్ డా. రవి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు తరగతి గది విద్యతో పాటు సమకాలీన శాస్త్ర, సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వపోటీ నిర్వహించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో డా.కె.సంతోష్, డా.జాదవ్ ఓంప్రకాశ్, డా. ఎం.శంకర్, డా. కల్పన, ఆరే రాజు, రాజయ్య, ముత్యం, దివ్య, అర్షియా, ఉజ్మా, ఇర్ఫాన్, వాహిద్,మజార్,అబ్దుల్లా తదితర అధ్యాపకులు,నాన్‌టీచింగ్ సిబ్బంది శ్రీనివాస్ పాల్గొన్నారు

## ఎ.ఐ.ఎస్.ఎఫ్.ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడిగా మున్షిఫ్ ఎన్నిక

**ప్రజాపక్షం/బోథ్ :** ఆదిలాబాద్ జిల్లా లో శనివారం జరిగిన AISF ఆదిలాబాద్ జిల్లా మహాసభలో బోథ్ మండల నాయకుడు మున్షిఫ్‌ను ఆదిలాబాద్ జిల్లా నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అదేవిధంగా బోథ్ మండలం నుండిజిల్లా సహాయ కార్యదర్శిపి.సంతోష్‌ఎన్నుకోవడం జరిగింది.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి, విద్యార్థుల హక్కుల కోసం నిర్వహించిన ఉద్యమాల్లో మున్షిఫ్ చురుకైన పాత్ర పోషించారుఅనిఅన్నారు.ఆయన నాయకత్వంలో ఏ.ఐ.యస్,ఎఫ్ ఆదిలాబాద్ జిల్లాలో మరింత బలోపేతం అవుతుందని నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. మున్సిఫ్ మాట్లాడుతూ నాపై నమ్మకం తో జిల్లా బాధ్యతలు చెప్పినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**ప్రజాపక్షం/భైంసా:** భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఆటపాటలతో,నృత్యాలతో అలరించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏకలవ్య ఫౌండేషన్ ట్రస్టీ రాజులవార్ దిగంబర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు.చిన్ననాటి నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకుని సమాజంలో ఉన్న రుగ్మతులపై అవగాహన కల్పించుకొని ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత నేటి యువతకు ఉందని అన్నారు.భారతదేశం ప్రపంచంలోనే ఉన్నతంగా ఎదుగుతున్న ఈ సమయంలో యువత ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని లక్ష్య సాధన కొరకు నిరంతరం కృషి చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్,శారద ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు ముష్కం ప్రసన్నరాణి, కళాశాల ప్రిన్సిపల్ సాయినాథ్,అధ్యాపకులు సూర్యకాంత్,ప్రవళిక,తదితరులు ఉన్నారు.

## న్యూ లోలం జి.పి.ని తనిఖీ చేసిన ఎంపిఒ

**ప్రజాపక్షం/దిలావర్ పూర్:** మండలంలోని న్యూ లోలం గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం మండల పరిషత్ అధికారి (ఎంపీఓ) విస్తృత తనిఖీలు నిర్వహించారు.గ్రామ పంచాయతీ రికార్డుల నిర్వహణను పరిశీలించిన ఆయన,పంచాయతీ లెక్కలు మరియు రిజిస్టర్లను పక్కాగా అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.తదనంతరం గ్రామంలోని నర్సరీ సైట్‌ను సందర్శించి మొక్కల పెరుగుదల,పెంపకం తీరును పరిశీలించారు.అలాగే గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న చిన్నారులు,గర్భిణుల ఇమ్యునైజేషన్ (టీకాల) కార్యక్రమాన్ని పరిశీలించి, ఆరోగ్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.చివరగా గ్రామంలో నిర్మాణంలో ఉన్న విలేజ్ ఆర్గనైజేషన్ (VO) భవనం, చెత్త వేరుచేసే సంపద సేకరణ కేంద్రం (సెగ్రిగేషన్ షెడ్) పనుల పురోగతిని పరిశీలించారు. ఈ పనులన్నింటినీ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను,పంచాయతీ కార్యదర్శి అరుణ,సిబ్బందిని ఆదేశించారు.

## స్వర్ణ ఆశ్రమ పాఠశాలకు వెంటనే మహిళా వార్డెన్‌ను నియమించాలి

### ఎస్ఎఫ్ఐ డిమాండ్

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** స్వర్ణ ఆశ్రమ బాలికల పాఠశాలలో ఎదురవుతున్న తీవ్రమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, హాస్టల్‌కు వెంటనే పూర్తిస్థాయి మహిళా వార్డెన్‌ను నియమించాలని స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) నిర్మల్ జిల్లా కన్వీనర్ దిగంబర్ డిమాండ్ చేశారు.శనివారం జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ ప్రతినిధి బృందం వినతిపత్రం అందజేసింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు నిత్యం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.హాస్టల్‌లో ప్రస్తుతం పురుష వార్డెన్ బాధ్యతలు నిర్వహిస్తుండటంతో, బాలికలు తమ వ్యక్తిగత, ఆరోగ్య సమస్యలను చెప్పుకోలేక తీవ్ర ోవేదనకు గురవుతున్నారని తెలిపారు. బాలికల హాస్టల్‌లో మహిళా వార్డెన్ లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని విమర్శించారు. పాఠశాలలో బాత్రూమ్‌లు, తాగునీరు వంటి కనీస మూలసౌకర్యాలు లేక విద్యార్థినులు అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే మహిళా వార్డెన్‌ను నియమించడంతో పాటు బాత్రూమ్‌లకు మరమ్మతులు చేపట్టి ప్రాథమిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.అధికారులు వెంటనే స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కోకన్వీనర్ నితిన్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పిలుస్తోంది ఓసారి వెళ్ళిచూసొద్దాం రండి!

### పంచాయతీ కార్యదర్శి సంధ్యారెడ్డి

**ప్రజాపక్షం/నర్సాపూర్ జీ:** నర్సాపూర్ జీ మండలం గొల్లమడ గ్రామంలో ప్లాస్టిక్‌కు స్వస్తి పలికి.. ఆకులతో తయారు చేసిన సహజసిద్ధమైన విస్తరాకుల,ప్లేట్లతో పర్యావరణ పరిరక్షణకు బాటలు వేస్తున్నరూ.పంచాయతీ కార్యదర్శి సల్ల సంధ్యారెడ్డి."ప్రకృతి మనకు ఎంతో ఇచ్చింది.మనం ప్రకృతికి తిరిగి ఏమిద్దాం అంటూ పచ్చదనం,పరిశుభ్రత వైపు అడుగులు వేయాలని ఆమె గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు.మనకుప్రకృతి పిలుస్తోంది.. ఒక్కసారి వెళ్లిచూసొద్దాం అంటూ,పచ్చని భవిష్యత్తు కోసం మనమంతా కలిసి నడుంబిగించి పర్యావరణాన్ని రక్షిద్దాం అంటున్నారు.